**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 93 బుధవారం, జులై 3, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


## 6న కలుద్దాం.. చంద్రబాబుకు రేవంత్ లేఖ



హైదరాబాద్: తెలంగాణ ప్రజలు, ప్రభుత్వం పక్షాన ఈనెల ఆరో తేదీన ముఖాముఖి కలుద్దామంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మంగళవారం ఏపీ సీఎం చంద్రబాబునాయుడును ఆహ్వానించారు. 6వ తేదీ మధ్యాహ్నం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే భవన్‌లో కలిసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ మేరకు చంద్రబాబుకు రేవంత్ లేఖ రాశారు. 'మీరు ఈనెల ఒకటో తేదీన లేఖ రాసినందుకు కృతజ్ఞతలు. ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు మీకు అభినందనలు. నాలుగోసారి ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించడం ద్వారా మీరు దేశంలోనే అరుదైన నాయకుల్లో ఒకరిగా నిలిచారు. రెండు రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించేందుకు నన్ను కలవాలన్న మీ ప్రతిపాదనతో నేను ఏకీభవిస్తున్నాను. పునర్విభజన చట్టంలోని అంశాల పరిష్కారానికి మన భేటీ ఉపయోగపడుతుంది. అవసరం కూడా. వ్యక్తిగతంగా కలవడం పరస్పర సహకారానికి బలమైన పునాది వేస్తుంది. అభిప్రాయాలను పంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించగలం..'అని ఆ లేఖలో రేవంత్ పేర్కొన్నారు.

## జగిత్యాల ప్రగతికే కాంగ్రెస్‌లో చేరా



జగిత్యాల: సీఎం రేవంత్‌రెడ్డి రైతు పక్షపాతి అని, జగిత్యాల ప్రాంతాభివృద్ధికి ఆయనతో కలిసి పనిచేసేందుకే కాంగ్రెస్‌లో చేరానని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆయన జగిత్యాలలో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత ప్రోత్సాహంతోనే రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. తనను విమర్శించిన ప్రతి ఒక్కరూ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో హుందాతనంతో రాజకీయాలు చేయాలని, తనపై తప్పుడు ఆరోపణలను ఖండించారు. తన ఆర్థిక పరిస్థితి ప్రజలందరికీ తెలుసన్నారు. గతంలో బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకున్నారని సంజయ్ కుమార్ గుర్తు చేశారు.



## 'రైతుభరోసా' ఉపసంఘం చైర్మన్‌గా భట్టి

### సభ్యులుగా శ్రీధర్‌బాబు, తుమ్మల, పొంగులేటి.. జీవో జారీ

హైదరాబాద్, జూలై 2 : రైతుభరోసా పథకం అమలుకు అనుసరించాల్సిన విధివిధానాలు, మార్గదర్శకాలపై అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. చైర్మన్‌గా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సభ్యులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్లను గత నెల 21న జరిగిన మంత్రివర్గ సమావేశంలోనే ప్రకటించారు. అయితే ఈ ఉపసంఘం ఏర్పాటుపై 11 రోజుల తర్వాత.. మంగళవారం సీఎస్ శాంతికుమారి జీవో జారీ చేయడం

(మిగతా 2వ పేజీలో)

# సీనియర్ ఐఏఎస్‌లు జవాబుదారీగా ఉండాలి

**ఒక్కో అధికారి ఒక ఫ్లాగ్‌షిప్ ఐడియా ఇవ్వాలి.. తెలంగాణను దేశంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలి**

**అధికారులపై ప్రభుత్వానికి రాగద్వేషాలు లేవు.. పనితీరు ఆధారంగానే ఉన్నతావకాశాలు**

**వారానికి ఒకరోజు విధిగా జిల్లాలకు వెళ్లాలి.. నెలకోసారి జిల్లా అధికారులతో సమీక్షించాలి**

**ఐఏఎస్‌లకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం.. వారానికో జిల్లాలో పర్యటిస్తానని వెల్లడి**

**సీఎంఆర్ఎఫ్ అక్రమాలకు చెల్లు.. ఇక ఆన్‌లైన్లో.. వెబ్‌సైట్ ప్రారంభించిన సీఎం**

హైదరాబాద్, జూలై 2 : జిల్లా కలెక్టర్ల పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. వారు కలెక్టరేట్లకే పరిమితమవుతున్నారని, కార్యాలయాలు దాటి వెళ్లడం లేదని తప్పుబట్టారు. ఇలాగైతే ప్రజల సమస్యలు తెలియవని, క్షేత్ర స్థాయికి వెళితేనే ప్రజలకు సరైన న్యాయం చేయగలుగుతారని అన్నారు. ఈ విషయంలో తగిన చొరవ తీసుకోవాలని, కలెక్టర్లు క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. ఆస్పత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ సేవలందించే అన్ని విభాగాలను కలెక్టర్లు అప్పుడప్పుడు సందర్శించాలని సూచించారు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు, అనూహ్యంగా జరిగే సంఘటనలు, దుర్ఘటనలన్నింటిపైనా సత్వరమే స్పందించాలన్నారు. మంగళవారం సచివాలయంలో అన్ని శాఖల, విభాగాల కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేమయ్యారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ.. వివిధ శాఖల బాధ్యతలు చూస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారులు ప్రభుత్వ ప్రాథమ్యాలకు అనుగుణంగా పని చేయాలని ఆదేశించారు. తమ పరిధిలోని శాఖలు, విభాగాలపై పట్టు సాధించాలని,

(మిగతా 2వ పేజీలో)



## బీఆర్ఎస్‌ను వీడుతున్న నేతలపై కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

గజ్వేల్: పార్టీ పవర్‌లో ఉన్నపుడు అత్యున్నత పదవులు అనుభవించి ప్రస్తుతం పార్టీని వీడుతున్న నాయకులపై బీఆర్ఎస్ అధినేత సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీని వీడుతున్న వారు నాలుగు రోజులు పదవులు లేకపోతే ఉండలేరా? వారిని చూసి ప్రజలు అసహించుకుంటున్నారన్నారు. ఎర్రవెల్లి ఫాంహౌజ్‌లో మంగళవారం(జులై2) జరిగిన పార్టీ జెడ్పీచైర్మన్ల సమావేశంలో కేసీఆర్ మాట్లాడారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చి మరో 15 ఏళ్ళు అధికారంలో ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక లక్షణం ఉందని, ఒకసారి అధికారంలోకి వస్తే పిచ్చి పిచ్చి పనులన్నీ చేసి ప్రజల చేత ఛీ అనిపించుకునేలా వాళ్ళు ప్రవర్తిస్తారన్నారు. గతంలో ఎన్టీఆర్ పాలన తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దారుణంగా ఓడిపోయిన విషయాన్ని కేసీఆర్

(మిగతా 2వ పేజీలో)



2లో

## 9 నెలల కిందట అదృశ్యమైన బాలిక ఆచూకీ లభ్యం... స్వయంగా ఫోన్ చేసి పోలీసులను అభినందించిన పవన్ కల్యాణ్

# పేదలకు ఇసుక ఉచితం!

**విధివిధానాల తయారీకి సీఎం ఆదేశం..**

**జగన్ పాలసీతో ప్రజలకు తీవ్రనష్టం**

**ఇప్పటికీ వైసీపీ నేతల చేతుల్లోనే డంప్‌లు..**

**వాటిని ఇంకా స్వాధీనం చేసుకోలేదా?**

**గనుల శాఖ డైరెక్టర్‌ను ఆరా తీసిన చంద్రబాబు.. ఎవరైనా ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకోవాల్సిందే: సీఎం**



2లో

## 'రైతుభరోసా' ఉపసంఘం చైర్మన్‌గా భట్టి

గమనార్హం. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీ.. రైతుభరోసా పథకం మార్గదర్శకాలపై అధ్యయ నం చేస్తుంది. ఈ కమిటీకి రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ రైతుభరోసాపై చర్చించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈనెల 15 నాటికి నివేదిక ఇవ్వాలని సబ్‌కమిటీకి క్యాబినెట్ భేటీలోనే సూచించారు. రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రహదారులు, సాగుకు యోగ్యంలేని భూములకు రైతుభరోసా ఇవ్వకూడదని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పీఏసీఎస్‌ల్లో భేటీలు నిర్వహించి రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్నారు. ఈ క్రమంలో రైతుసంఘాల నేతలు, ఇతరవర్గాల అభిప్రాయాలు తీసుకొని మార్గదర్శకాలు రూపొందించే బాధ్యతలు ఉపసంఘానికి అప్పగించారు.

## బీఆర్ఎస్‌ను వీడుతున్న నేతలపై కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వంలో జెడ్పీచైర్మన్‌లందరూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు అందరికీ శుభాకాంక్షలు. భవిష్యత్తులో మీరంతా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. ప్రజా జీవితంలోకి ఒకసారి వచ్చిన తర్వాత అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసేటోళ్లే నిజమైన రాజకీయ నాయకులు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నీ సవ్యంగా నడిచాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు , తాగు నీటి ఇబ్బందులతో పాటు శాంతి భద్రతల సమస్యలు తలెత్తాయి. మతకల్లోలాలు కూడా చెలరేగడం బాధ కలిగిస్తోంది. అప్పుడు ఉన్న అధికారులే ఇప్పుడు ఉన్నారు. అయినా శాంతి భద్రతల సమస్య ఎందుకు వస్తున్నదో ఆలోచించాలి. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించింది. పార్టీ నాయకులను సృష్టిస్తుంది కానీ నాయకులు పార్టీని సృష్టించరు. మంచి యువనాయకత్వాన్ని తయారు చేస్తున్నాం'అని కేసీఆర్ చెప్పారు.



## 9 నెలల కిందట అదృశ్యమైన బాలిక ఆచూకీ లభ్యం... స్వయంగా ఫోన్ చేసి పోలీసులను అభినందించిన పవన్ కల్యాణ్

ఇటీవల ఓ మహిళ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసి తన కుమార్తె అదృశ్యంపై కన్నీటిపర్యంతమైంది. ఆ విషయాన్ని పవన్ కల్యాణ్ మాచవరం పోలీసులకు తెలియజేశారు. దాంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు కేసును ఛేదించారు. ఆ మైనర్ బాలిక జమ్మూలో ఉన్నట్టు గుర్తించారు. ఈ విషయాన్ని నేడు కాకినాడ జిల్లా సమీక్ష కార్యక్రమంలో పవన్ కల్యాణ్ స్వయంగా వెల్లడించారు. అంతేకాదు, అప్పటికప్పుడు ఫోన్ చేసి పోలీసులను అభినందించారు. పోలీసు ఉన్నతాధికారితో పవన్ మాట్లాడారు. అందుకు ఆ పోలీసు ఉన్నతాధికారి బదులిచ్చారు. "ఆ అమ్మాయి పేరు తేజస్విని సర్... 9 నెలల క్రితం మిస్సయింది... మీరు చెప్పిన వెంటనే ఇద్దరు సీఐలతో టీమ్ ఏర్పాటు చేశాం సర్... టెక్నికల్ టీమ్, సైబర్ టీమ్ కూడా ఈ ఆపరేషన్ లో పాలుపంచుకున్నాయి.. కేరళ, బెంగళూరు కూడా వెళ్లి వెతికాం సర్... చివరికి జమ్మూలో ఆ అమ్మాయి ఆచూకీ దొరికింది సర్. ఆ అమ్మాయి సేఫ్ గా ఉంది... అయితే ఇది కిడ్నాప్ కేసు కాదు సర్... పూర్తి డీటెయిల్స్ తెలియాల్సి ఉంది... ఆ అమ్మాయిని రాష్ట్రానికి తీసుకువస్తున్నాం... తదుపరి దర్యాప్తు వివరాలు త్వరలోనే తెలియజేస్తాం సర్" అని పోలీసు అధికారి పవన్ కు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను జనసేన పార్టీ సోషల్ మీడియాలో పంచుకుంది.



## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

### ::: రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి

హిమాయత్‌నగర్(హైదరాబాద్): రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మీడియాలో వస్తున్న మార్పులతో జర్నలిస్టుల సంఖ్య తగ్గిపోనున్నదన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టుల సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్‌రెడ్డి, సాక్షి ఫొటో ఎడిటర్‌గా ఉద్యోగ విరమణ చేసిన కె.రవికాంత్‌రెడ్డి, జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బొమ్మగాని కిరణ్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ రాష్ట్ర కార్యదర్శి వరకల యాదగిరి, కోశాధికారి వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్, రాజేబ్, సయ్యద్ గౌస్ మొయినుద్దీన్‌లను తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టుల సంఘం ఘనంగా సత్కరించింది. సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనుమల్ల గంగాధర్, కేఎన్, హరి, సీనియర్ ఫొటోగ్రాఫర్ కేశవులు, ఇతర సభ్యులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రధాన అసోసియేషన్‌లే కాకుండా కుల సంఘాల పేరిట కూడా అసోసియేషన్లు ఏర్పడడం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. దీనివల్ల జర్నలిస్టుల మధ్య ఐక్యత కొరవడుతుందని చెప్పారు. అర్హులకు మాత్రమే అక్రిడేషన్లు అందాలన్నారు. రానున్న రోజుల్లో వీటిని స్ట్రీమ్‌లైన్ చేస్తామని చెప్పారు. జర్నలిస్టులకు ఒకే ప్రదేశంలో కాకుండా నగరానికి నాలుగు దిక్కులలో స్థలాలను గుర్తించి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, వై.నరేందర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, సంఘ సంస్కర్త కన్నాట్ సురేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఐఏఎస్‌లు జవాబుదారీగా ఉండాలి

ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ప్రజా పాలన అందించేందుకు అందరూ బాధ్యతగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. అందరూ కలిసికట్టుగా పని చేసి ప్రజలకు సుపరిపాలన అందించాలన్నారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఐఏఎసలపైనే ఉందన్నారు. తమ శాఖల పని తీరును మెరుగుపరుచుకునేందుకు అవసరమైతే అధికారులు, సిబ్బందిని ప్రక్షాళన చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూ త్న ఆలోచనలతో ముందుకు సాగాలని, వాటిని ఎప్పటికప్పుడు నేరుగా సీఎంవోతో పంచుకోవాలన్నారు. ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్‌షిప్ ఐడియాను రెండు వా రాల్లో ప్రభుత్వానికి తెలియజేయాలని ఆదేశించారు.



**అనుభవాన్ని చాటుకోండి..**

ఉమ్మడి రాష్ట్రం నుంచి పలువురు ముఖ్యమంత్రులతో పనిచేసిన అనుభవశీలురైన అధికారులు ఇప్పటికీ కీలక విభాగాల్లో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వారు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రాథమ్యాలను గుర్తించి, తమ పనితీరును చాటుకోవాలన్నారు. ప్రజలకు మేలు జరిగే పనులు చేయాలనే సంకల్పంతో విధులు నిర్వహించాలని, ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని సూచించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే.. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీల్లో ఐదింటిని అమలు చేసిందని చెప్పారు. తర్వాత వంద రోజుల పాటు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, పనులు నిలిచిపోయాయని, ఇకపై అధికారులు విధిగా పరిపాలనపైనే దృష్టి సారించాలని ఆదేశించారు. ఐఏఎసలు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, ప్రతి రోజూ నిర్దేశిత సమయంలోగా సచివాలయంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికి ఒకరోజు విధిగా జిల్లాలకు క్షేత్ర పర్యటనకు వెళ్లాలని, నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. సంబంధిత విభా గం చేపట్టిన కార్యక్రమాలు, జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వానికి వ్యక్తిగతంగా అధికారులపై రాగద్వేషాలేమీ లేవని, పని తీరు ఆధారంగానే ఉన్నత అవకాశాలుంటాయని చెప్పారు. బాగా పని చేసేవారికి ప్రోత్సాహకాలుంటాయని ప్రకటించారు. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయం ఇచ్చే సలహాలు, సూచనలు పాటించాలన్నారు.

**వారానికో జిల్లాలో పర్యటిస్తా: సీఎం రేవంత్**

త్వరలోనే వారానికో జిల్లాలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులతోపాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానన్నారు. అక్కడి ప్రజలను కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని తెలిపారు. త్వరలోనే జిల్లా పర్యటనల షెడ్యూలును విడుదల చేస్తామన్నారు. మొత్తం 29 విభాగాలకు చెందిన ఐఏఎస్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంవో ముఖ్యకార్యదర్శి శేషాద్రి పాల్గొన్నారు.

# పేదలకు ఇసుక ఉచితం!

అమరావతి, జూలై 2 : పేదల గృహ నిర్మాణం కోసం ఉచితంగా ఇసుక ఇవ్వాలని సర్కారు భావిస్తోంది. ఇందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. 2014-19 కాలంలో ఇసుక విధానం ఎలా ఉంది.. పేదలకు ఎలాంటి మేలు జరిగింది.. 2019-24(మే) వరకు ఇసుక అమ్మకాల విధానం ఎలా ఉంది.. ఎవరు లబ్ధిపొందారు.. ప్రభుత్వానికి జరిగిన నష్టం.. పేదలు, గృహ నిర్మాణరంగానికి జరిగిన నష్టమెంతో అంచనా వేయాలని ఆదేశించారు. మంగళవారమిక్కడ సచివాలయంలో గనుల శాఖ ఉన్నతాధికారులతో ఆయన ఇసుకపై సమీక్ష జరిపారు. జగన్ పాలనలో ఇసుక పాలసీ వల్ల పేదలు తీవ్రంగా నష్టపోయారని, గృహనిర్మాణ రంగం కుదేలైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక డంప్‌లు వైసీపీ నేతలు, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయన్న సమాచారం ఉందని, ధరలను భారీగా పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సీఎం పేర్కొన్నట్లు తెలిసింది. తక్షణమే ఇసుక ధరలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా రీచ్‌లు, స్టాక్‌పాయింట్లు, డంప్‌ల పరిధిలో ఎంత ఇసుక అందుబాటులో ఉందని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతానికి దాదాపు 40 లక్షల టన్నులు అందుబాటులో ఉందని అధికారులు నివేదించినట్లు తెలిసింది. ఈ ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలని గనుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను సీఎం ఆరా తీశారు 'ఆ ఇసుకను ఎవరు క్లెయిమ్ చేస్తున్నారు? భారీ కొండలను తలపించే డంప్‌లు ఎవరి అధీనంలో ఉన్నాయి? వాటిని ఇంకా ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదా' అని అడిగారు. ఉచిత ఇసుక విధానంతోపాటు, గతంలో జరిగిన పొరపాట్లు, ఇతర అంశాలపై ముఖ్యమంత్రి బుధవారం మరోసారి గనులశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఇందుకు సమగ్ర నివేదికలు సిద్ధం చేసుకుని రావాలని ఆదేశించారు. ఇకపై ఆఫ్‌లైన్ ఇసుక అమ్మకాలు జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఉచిత ఇసుకతోపాటు ఇతర అమ్మకాల ద్వారా సరఫరా చేసే ఇసుకను ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకునే విధానం తీసుకురావాలని తేల్చిచెప్పినట్లు తెలిసింది. ఇందుకు అనుగుణంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి బుధవారం సీఎంకు సమర్పించనున్నారు. సమీక్షలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కార్యదర్శి యువరాజ్, ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.



**ఏపీలో పెట్టుబడులకు ఆహ్వానం : సీఎం చంద్రబాబు**

ఏపీలో వ్యాపార అనుకూల వాతావరణం కల్పించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. భారత్‌లోని బెల్జియం రాయబారి వాండెర్ హసెల్ట్ నేతృత్వంలోని వాణిజ్య, పరిశ్రమల ప్రతినిధుల బృందం మంగళవారం అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసింది. వారి భేటీ ఫోటోను సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, 'మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలను ఆహ్వానిస్తున్నాం' అని పేర్కొన్నారు.

## 7 మండలాలు వెనక్కి రప్పించాలి : హరీశ్‌రావు

### లోయర్ సీలేరు కూడా: హరీశ్‌రావు

### ఆ తర్వాతే విభజన సమస్యలపై ముందుకెళ్లాలి

### చంద్రబాబుతో భేటీలో రేవంత్ చొరవ చూపాలి



హైదరాబాద్: దిగువ సీలేరు విద్యుత్ కేంద్రంతోపాటు ఏపీలో విలీనం చేసిన 7 మండలాలను వెనక్కి రప్పించిన తర్వాతే, ఇతర విభజన సమస్యలపై ముందుకెళ్లాలని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. విభజన సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డికి ఏపీ సీఎం లేఖ రాయడం సంతోషకరమన్నారు. అయితే చంద్రబాబుపైనే ప్రస్తుతం ఎన్‌డీయే ప్రభుత్వ మనుగడ ఆధారపడి ఉన్నందున ఏపీ సీఎంపై ఒత్తిడి చేసి గతంలో విలీనం చేసిన ఏడు మండలాలతో పాటు దిగువ సీలేరు ప్రాజెక్టు తెలంగాణకు దక్కేలా చూడాలని చెప్పారు. తెలంగాణభవన్‌లో మంగళవారం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలోనే ఏడు మండలాలు, దిగువ సీలేరును తెలంగాణ నుంచి వేరు చేయడంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అప్పట్లోనే తీవ్రంగా స్పందించి బంద్‌కు పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఏపీలో ఏడు మండలాల విలీనం బిల్లును బీజేపీ ప్రవేశపెట్టగా, కాంగ్రెస్ మద్దతు ఇచ్చిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై తమకు అభ్యంతరం లేదని, ఏడు మండలాలు, దిగువ సీలేరు విద్యుత్ ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ చొరవ చూపాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే పల్లెలు, పట్టణాలు మురికి కూపాలుగా మారాయని, పల్లెలు కన్నీరు పెడుతున్నాయని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పాలనలో గ్రామ పంచాయతీలకు ప్రతీ నెలా రూ. 275 కోట్లు చొప్పు ఏటా రూ.3,330 కోట్లు, పట్టణాలకు ఏటా రూ.1,700 కోట్లు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గడిచిన ఏడు నెలలుగా నయాపైసా ఇవ్వకపోవడంతో గ్రామ కార్యదర్శులు సొంతజేబు నుంచి వేలాది రూపాయలు ఖర్చు చేసి ఇబ్బందులు పడుతున్నారన్నారు. డీజిల్ పోసే పరిస్థితి లేక ట్రాక్టర్లు మూలన పడగా, రోడ్ ట్యాక్స్ కట్టలేదని ట్రాక్టర్లు సీజ్ పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఏడు నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు లేవని, కరెంటు బిల్లులు, ట్రాక్టరు కిస్తీల చెల్లింపు, వీధి లైట్లు వేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. సర్పంచ్‌లతోపాటు జిల్లా, మండల పరిషత్ పదవీకాలం ముగుస్తున్నా, ఎన్నికలు నిర్వహించడం లేదని విమర్శించారు.

## ఆర్టీసీలో 3,035 పోస్టులు భర్తీకి సర్కారు గ్రీన్ సిగ్నల్

### 12 ఏళ్ల విరామం తర్వాత జరగనున్న రిక్రూట్‌మెంట్

### మహాలక్ష్మి పథకంతో బస్సుల్లో పెరిగిన రద్దీ

### దశలవారీగా 1,500 కొత్త బస్సులు సమకూరే అవకాశం

### దీంతో భారీ సంఖ్యలో డ్రైవర్లు, సిబ్బంది ఆవశ్యకత

హైదరాబాద్: ఆర్టీసీలో 12 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత ఉద్యోగ ఖాళీల భర్తీ జరగనుంది. వివిధ స్థాయిల్లో 3,035 పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే వెసలుబాటు అందుబాటులోకి వచ్చాక బస్సుల్లో రద్దీ దాదాపు రెట్టింపైంది. దీంతో కొత్త బస్సుల అవసరం ఏర్పడింది. ప్రస్తుత రద్దీకి 4 వేల కొత్త బస్సులు అవసరమని ఆర్టీసీ తేల్చింది. అయితే అన్ని బస్సులు కాకున్నా, దశలవారీగా 1,500 బస్సులు సమకూరనున్నాయి. దీంతో భారీ సంఖ్యలో డ్రైవర్లు, కండక్టర్ల అవసరం ఏర్పడింది. ప్రస్తుతం కండక్టర్ల కొరత లేకున్నా, డ్రైవర్లకు కొరత ఉంది. కొత్త బస్సులు వచ్చే లోపే ఆ పోస్టుల భర్తీ అవసర మని ఆర్టీసీ నిర్ణయించి ప్రభుత్వానికి ప్రతిపాదించింది. దీనికి ముఖ్యమంత్రి ఓకే అనటంతో భర్తీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఉమ్మడి రాష్ట్రంలో చివరిసారిగా 2012లో ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు చేపట్టారు. నిజానికి భవిష్యత్తులో వచ్చే కొత్త బస్సుల దృష్ట్యా ఆర్టీసీలో 10 వేల పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. కానీ ప్రస్తుతానికి 3,035 పోస్టుల భర్తీతోనే సరిపెట్టనున్నారు. కొత్త నియామకాల వల్ల జీతాల రూపంలో సాలీనా రూ.15 కోట్ల వ్యయం కానుంది. అయితే అదే సమయంలో ఉద్యోగుల పదవీ విరమణలతో సంవత్సరానికి అంతకు మూడు రెట్ల మేర జీతాల భారం తగ్గుతుంది. ప్రస్తుతం ఆర్టీసీలో సగటున నెలకు 200 మంది వరకు పదవీ విరమణ పొందుతున్నారు. సంవత్సరానికి దాదాపు 2,500 మంది రిటైర్ అవుతున్నారు. పదవీ విరమణ పొందేవారి జీతం గరిష్టంగా ఉంటుంది. ఆ మొత్తంతో ముగ్గురు కొత్త ఉద్యోగులను తీసుకోవచ్చు. అంటే కొత్త నియామకాలతో ఆర్టీసీపై అదనంగా పడే భారం ఏమీ లేదని స్పష్టమవుతోంది. ఆర్టీసీలో 12 సంవత్సరాలుగా నియామకాలు లేకపోవటంతో, రిటైర్మెంట్ల రూపంలో సిబ్బంది సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కొరత మొదలైంది. ముఖ్యంగా డ్రైవర్ల సంఖ్య సరిపోక, ఉన్నవారిపై అదనపు డ్యూటీల భారం మొదలైంది. వీక్లీ ఆఫ్‌లలో కూడా డ్రైవర్లు విధుల్లోకి రావాల్సి వస్తోంది. డ్రైవర్లు అలసిపోవడంతో బస్సు ప్రమాదాలు పెరుగుతున్నాయి.



## వైయస్ షర్మిలను కలిసిన హుజూరాబాద్ ప్రాంత కాంగ్రెస్ నేతలు.

జన సముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్: ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హైదరాబాదులో మంత్రి పొన్నం ను కలిసేందుకు మంగళవారం రాగ ఆమెకు హుజురాబాద్ ప్రాంత సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఆమెను కలిసిన వారిలో టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్, ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి తదితరులు ఉన్నారు.



## 1 కోటి 3 లక్షల తో బాక్స్ నిర్మాణ పనులను ప్రారంభం

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూలై 02:ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని బి జే ఆర్ నగర్ లో 1 కోటి 3 లక్షల తో బాక్స్ నిర్మాణ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్యా, ఏఈ శ్రీకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్,నాయకులు డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్,సత్యమూర్తి, బాబు,సత్యనారాయణ,బి కే శ్రీనివాస్, సంపత్ రావు బ్రమ్మయ్య,అచ్చిరెడ్డి,రాము,నర్సింగ్ రావు,శ్రీనివాస్, కిషోర్,రాము, ములుగు శీను, అరుణ్, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.



## అఖిల భారత మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో సర్వే

చౌటుప్పల్ జనసముద్రం జూలై 03 అఖిల భారత మహిళా సంఘం ఐద్వా రాష్ట కమిటీ పిలుపులో భాగంగా చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి లో సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అవ్వరు రామేశ్వరీ మాట్లాడుతూ సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కమిటీ నాయకులు బత్తుల జయమ్మ దొండ్ల అందాలు మున్సిపల్ కార్యదర్శి హర్ష బేగం నాయకురాలు చింతకింది శారద పంతంగి శోభారాణి సురేఖ తదితరులు పాల్గొన్నారు.




## భారతీయ నూతన క్రిమినల్ చట్టాలు.. నేర రహిత సమాజనీకి నాంది.

### -కొత్త చట్టాలపై అవగాహన కార్యక్రమం

జనసముద్రం న్యూస్, కోహెడ, జూలై 2:(కోహెడ ప్రసాదరావు)భారతీయ నూతన న్యాయ చట్టాలు నేరరహిత సమాజానికి నాంది కావాలని న్యాయవాది జే కిరణ్ కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంగళవారం రోజున ఈ మేరకు అవగాహన సదస్సును నిర్వహించారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ లో భాగమైన జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి - 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం లో భాగంగా మంగళవారం టీఎస్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకి భారతీయ న్యాయ సంహిత లో గల సెక్షన్ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై న న్యాయవాది కిరణ్ కుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నూతన న్యాయ చట్టాలను జూలై 1వ తేదీ నుండి అమలులోకి వచ్చిందని ఆయన తెలిపారు.దీనిలో భాగంగా ప్రతి ఒక్కరు బారతీయ న్యాయ సంహిత లో గల సెక్షన్ల గురించి అవగాహన కలిగి వుండాలని సూచించడం జరిగింది. ప్రతి ఒక్క ఆడపిల్ల సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్త వహించాలని మాట్లాడారు.సైబర్ నేరాల పట్ల, సామాజిక నేరాల పట్ల అవగాహన కల్గి వుండాలని, ఏమైనా కఠిన పరిస్థితులు ఎదురైతే మహిళలు 181 మహిళా హెల్ప్ లైన్ ను, పిల్లలు 1098 చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత లో వున్న సెక్షన్లు పరంగా కఠిన మైన శిక్షలు అందుబాటులోకి కి వచ్చాయని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సర్వ శిక్ష అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్ , జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ వాసవి, అడ్వకేట్ బాకం సంపత్ కుమార్ ,పాఠశాల ప్రిన్సిపాల్ దండబోయిన అన్నపూర్ణ జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ లు లావణ్య, పద్మ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధరల చట్టం చేయాలి

## తెలంగాణ రైతు సంఘం డిమాండ్

జన సముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జూలై 2: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుమిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున స్థానిక గాంధీ చౌరస్తా వద్ద మండల కమిటీ ఆధ్వర్యంలో ప్లే కార్డులతో కేంద్ర ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన మద్దతు ధరలు సహే తుకంగా లేవన్నారు. రోజురోజుకు పెరుగుతున్న రైతుల పెట్టుబడిని పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. వెంటనే ప్రకటించిన ధరలను సవరించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది నిర్ణయించిన మద్దతు ధర కేవలం ఐదు శాతం మాత్రమే పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు 25 శాతం పెరిగాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వంవ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి చూపిస్తుందని అన్నారు. పండించే అన్ని రకాల పంటలకు మద్దతు ధరలుఅమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూరగాయలకు కూడా మద్దతు ధరలు నిర్ణయించాలన్నారు. ధరలను నిర్ణయించడంతోపాటు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మొసలి కన్నీరు కారుస్తూ రైతుల నడ్డి విరుస్తుంద న్నారు .రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలు తెచ్చిన బిజెపి ప్రభుత్వం రైతు పోరాటాలకు తలొగ్గి ఆ చట్టాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. రైతాంగానికి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదని, మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాసిర సంపత్ రావు, సహాయ కార్యదర్శి శీలం అశోక్, నాయకులుకొప్పుల శంకర్,జక్కుల రమేష్, రావుల ఓదెలు, కుమార్, సమ్మయ్య, సంజీవ్, పోచయ్య, కరుణాకర్, రమేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

### ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించాలి: ఏఐఎస్ఎఫ్

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్

జన సముద్రం న్యూస్ రిపోర్టర్ కరీంనగర్ జూలై 2:ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణం లోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ.. పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు ను కొన్ని పాఠశాలల్లో వేయడం లేదని వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని కోడిగుడ్డును అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. కొన్ని పాఠశాల భవనాలు శిలావస్థకు చేరుకున్నాయని వాటికి నూతన భవనాలు నిర్మించాలని అన్నారు. మంచి నీటి సౌకర్యం లేక విద్యార్ధులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయాలని పాఠశాలలో అటెండర్, పీటీ టిచర్ పోస్టులు భర్తీ చేయాలని పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వం చేపట్టిన మన ఊరు.. మన బడి.. పథకం ద్వారా సమస్యలను పరిష్కరించి ప్రతి పాఠశాలలో ఈ పథకం వర్తించేలా



ప్రభుత్వ చుడాలని వెంకటేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, మండల అధ్యక్షకార్యదర్శులు దోమ్మాటి వేణుగోపాల్, జూపాక శివమణి, మండల సహాయ కార్యదర్శి రాపేల్లి రోహిత్, నాయకులు సందీప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల సీజ్

### మండల విద్యాధికారి ఎంఈఓ రవీందర్ కు ఏఐఎస్ఎఫ్ వినతి

### శ్రీ చైతన్య, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల 8, 9, 10. సెక్షన్స్ క్లాస్ రూమ్స్ సీజ్....

### పాఠ్యపుస్తకాల అక్రమ దందా అధిక ఫీజులపై విద్యాశాఖ అధికారులు యాజమాన్యానికి నోటీసులు



జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి జులై 4: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఇంద్రనగర్ గ్రామంలో శ్రీ చైతన్య ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల ముందు ధర్నా నిర్వహించరు. ధర్నా నిర్వహిస్తున్న సమయంలో డీఈవో కి సమాచారం ఇవ్వడంతో మండల విద్యాధికారి ఎంఈఓ రవీందర్ ని పాఠశాలకు పంపడం జరిగింది విద్యాశాఖఅధికారుల సమక్షంలో శ్రీ చైతన్య పాఠశాలను తనిఖీలు చేయగా 8, 9, 10. పర్మిషన్ లేదని తేలడంతో మరియు పర్మిషన్ లేకుండా అక్రమంగా పాఠశాలను నిర్వహిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు మండల విద్యాధికారి రవీందర్ కి వినతిపత్రం ఇవ్వడంతో జిల్లా విద్యాధికారి (డి ఈ ఓ) ఆదేశాలతో విద్యార్థి సంఘ నాయకుల సమక్షంలో



శ్రీ చైతన్య పాఠశాలను 8, 9, 10 .తరగతులకు ప్రభుత్వ అనుమతి లేనందున సీజ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత గౌడ్ భాష బోయిన సంతోష్ లో మాట్లాడుతూ శ్రీ చైతన్య ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల గత నాలుగు సంవత్సరాల నుండి 8, 9, 10. తరగతి లకు ప్రభుత్వ అనుమతి లేకుండా నడిపిస్తున్నారని పర్మిషన్ లేకుండా విద్యార్థులు చదువుకొని బయటకు వెళ్లి హైర్ ఎడ్యుకేషన్ చదువుకొని ఏదైనా ఉద్యోగం వచ్చిన సందర్భంలో పర్మిషన్ లేని పాఠశాలలో చదువుకున్నందుకు భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలు బలవుతాయని పాఠ్యపుస్తకాల సైతం షూ, టై, బెల్ట్, యూనిఫార్మ్, స్టేషనరీ, ఇట్లాంటివి అమ్మడమే కాకుండా పాఠ్యపుస్తకాలను పాఠశాలకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముల్కనూరు గ్రామంలో శ్రీ చైతన్య పాఠశాల ఎంప్లాయి ఇంట్లో ఎట్లాంటి అనుమతులు లేకుండా ఇదేచ్ఛగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని దాంతోపాటు పాఠశాలకు కనీసం ఫైర్, పొల్యూషన్ ,క్వాలిఫై టీచర్స్, బస్సుల ఫిట్నెస్, ఉన్న పరిస్థితి లేదని ఉన్న బస్సులలో సైతం అధిక సంఖ్యలో విద్యార్థులు ఎక్కించి నడుపుతున్నారని జిల్లా వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య మరియు ఇతర ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై దృష్టి సారించడంలో విద్యాశాఖ విఫలమైందని ఇప్పటికైనా స్పందించి జిల్లావ్యాప్తంగా అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలను సీజ్ చేయాలని పాఠ్యపుస్తకాల దందాను సైతం బంధు చేయాలని లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్ కుక్కల కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ.జిల్లా నయకులుఎస్ మనోజ్ వి. నరేష్ ఏం. సందీప్ ఎం .కళ్యాణ్ యు. వినయ్ తదితరులు పాల్గొన్నారు







## స్థానిక సంస్థలను సందర్శించిన అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సవ్ టొప్పో.

జన సముద్రం న్యూస్ జూలై 2 మహబూబాబాద్ బయ్యారం మండలంలోని బయ్యారం పంచాయతీ కొత్తపేట సంతులాల్ పోడ్ తండ పంచాయతీ సందర్శించి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు, బయ్యారంలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో భాగంగా వెజిటేబుల్ పాండాస్ ను సందర్శించడం జరిగింది. అనంతరం సంతులాల్ పోడ్ తండ లో గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలతో ముఖాముఖిగా సంభాషించడం జరిగింది. హరితహారం లక్ష్యాలను జూలై చివరి కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ గారు, బయ్యారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి శ్రీనివాసరావు మరియు మండల పంచాయతీ అధికారి ఆర్ రఘుపతి రెడ్డి గారు మరియు పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన కానిస్టేబుల్ కు చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్ గత సంవత్సరం డిసెంబర్ నెలలో బూర్గంపాడు వద్ద రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీరామ్ కు ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ 7 లక్షల రూపాయల నగదును చెక్కు రూపంలో అందజేశారు.రోడ్డు ప్రమాదానికి గురై కాలు కోల్పోయిన కానిస్టేబుల్ శ్రీరామ్ చికిత్స తీసుకుని కృత్రిమ కాలు ధరించడానికి "సెంట్రల్ ఫ్లాగ్ ఫండ్" నుండి ఈ నగదును అందజేసినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి విధులకు హాజరవుతూ నిత్యం ప్రయాణాలు చేసే పోలీసు అధికారులు మరియు సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విదులు నిర్వర్తించే పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ ఏఓ జయరాజు,సూపరింటెండెంట్ సత్యవతి,ఆర్ఐ నరసింహారావు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ ముస్కాన్- X పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**బాలకార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి**

**బాల కార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాద్యతగా వ్యవహారించాలి**



కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ పదవ విడుత కార్యక్రమం జూలై 1 నుండి 31వ తారీఖు వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఈ రోజు ఆపరేషన్ ముస్కాన్-%శ% అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు .బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు.పోలీసులు శాఖతో పాటు ఇతర శాఖలా అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్-%శ%లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు.ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.అనంతరం జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో ఈ ఆపరేషన్ ముస్కాన్-%శ% నకు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ గారి ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్- బృందాలలో నియమింపబడిన పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో %×హీూ% ఫంక్షన్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.జిల్లాలో పలు హాట్ స్పాట్స్ ను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్భంగా డిఎస్పీ రెహమాన్ ముస్కాన్ అధికారులకు సూచించారు.గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రెస్క్యూ చేసిన పిల్లల యొక్క ప్రస్తుతం పరిస్థితి గురించి తెలుసుకోవాలని అన్నారు.బడికి వెళ్లకుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కిరాణషాపులలో, మెకానిక్ షాపులలో,హెూటళ్లలో,ఇటుక బట్టీలలో,పౌల్ట్రీ ఫామ్ లలో,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు మరియు ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా భిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,విద్యా శాఖ అధికారి అన్నామని, లేబర్ డిపార్ట్మెంట్ నుండి షర్ఫుద్దీన్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్య లు సుమిత్రాదేవి,సాధిక్ పాషా ఐసిడిఎస్ అధికారిని శివకుమారి,చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్ మరియు ఎస్సైలు రమాదేవి,విజయలక్ష్మి,రవి, తిరుపతి, సోమేశ్వర్ ,ఏసోబు, శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న వంగూరి మురళి.

**తల్లి మందలించటం వల్లనే చనిపోయాడు అంటున్న గ్రామస్తులు.**

**ఐదు రోజులుగా కనిపించని వంగూరి మురళి ఇంటి పక్కనే ఉన్న జామాలత ోటలో శవమై కనిపించాడు.**

**మురళి మృతి పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు.**

**సంఘటన స్థలాన్ని చేరుకొని కేసుదర్యాప్తుచేస్తున్నపోలీసులు .**




జన సముద్రం న్యూస్ జూలై 2 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం లక్ష్మీపురం గ్రామంలో యువకుడు మృతి తల్లి మందలించటంతో మనస్థాపాని గురై వారి ఇంటి ప్రక్కనే ఉన్న జామాల తోటలో ఉరి వేసుకుని చనిపోయాడు వంగూరి మురళి వయసు 26 సంవత్సరాలు తల్లి పేరు వంగూరి ఎల్లమ్మ వంగూరి వెంకన్న ల కుమారుడు ఈ వ్యక్తి గత నెల రోజుల క్రితం ముత్యాలమ్మ గూడెం అనే ఊరిలో మై బెల్లీ అనే ఓనర్ దగ్గర ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు గత కొద్ది కాలం క్రితం పెండ్లి ఆయన ఆమెతో పరిచయం ఏర్పడింది ఆమెకు భర్త లేకపోవడం వల్ల మురళికి ఆమెకు పరిచయం ప్రేమగా మారి పెళ్లి చేసుకుందామని డిసైడ్ అవుతారు ఈ విషయం మురళి తన తల్లిదండ్రులకు తెలియపరచగా వారు మందలించడం జరుగుతుంది నేను ఆమెను కచ్చితంగా పెళ్లి చేసుకొని తీసుకొని వస్తానని బెదిరించి ఇంటి వద్ద నుంచి శుక్రవారం సాయంత్రం వెళ్లిపోయాడు ఆ రోజు నుంచి తల్లిదండ్రులు వెతుకుతూనే ఉన్నారు తిరిగి చూడగా ఈరోజు ఇంటి పక్కనే ఉన్న జామాలి తోటలో శవమై కల్పించాడు బాడీ పూర్తిగా కూలిపోయి పురుగులు పట్టి ఉన్నది విషయం తెలిసిన తల్లిదండ్రులు ముత్యాలమ్మ గూడెం లో ఉన్న అమ్మాయి కోసం వెళ్ళాడు వారే ఏదో చేసి ఉంటారని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు తల్లిదండ్రులు గోడు గోడున విలపించారు మురళి మృతిపై తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు కూడా అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు దర్యాప్తు చేపట్టారు

# డాక్టరేట్ పొందిన ర్యాకల శ్రీనివాస్ కు ఆత్మీయ సన్మానం

**పాల్గొన్న జిల్లా మండల పట్టణ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు**



యాదాద్రి భువనగిరి జిల్లా జులై.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఇటీవల డాక్టరేట్ పొందిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుల సమక్షంలో మంగళవారం రోజు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు డాక్టరేట్ పొందిన ర్యాకుల శ్రీనివాస్ కు శాలువాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా బిఆర్ఎస్ నాయకులు అతి తక్కువ కాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో ఆయనకు డాక్టరేట్ తో సత్కరించడం జరిగిందన్నారు.అతి చిన్న వయసులో డాక్టరేట్ పొందడం గొప్ప విషయమని శ్రీనివాస్ రాబోయే భవిష్యత్తు తరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి పేరుతో పాటు భారతరత్న అవార్డుకు పొందేంతవరకు తాను సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నేను చేసిన సేవ కార్యక్రమాలను గుర్తించి నాకు డాక్టరేట్ రావడానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులతోపాటు జిల్లా ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని ఇది నా యొక్క కృషి కాదు.మీరందరూ నాకు సహకరించబట్టే నాకు డాక్టరేట్ రావడం జరిగిందన్నారు.డాక్టరేట్ పొందిన సందర్భంగా నన్ను ఆదరించి సత్కరించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులకు,మండల నాయకులకు,పట్టణ నాయకులకు,కార్యకర్తలకు అభిమానులకు,అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,నాయకులు ఓం ప్రకాష్,కంచి మల్లయ్య,సూర్యపల్లి రమేష్,పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి,వీరేశం,సుధాకర్,చిరంజీవి,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పై రైతులు సలహాలు సూచనలు ఇవ్వాలి.

**జిల్లా సహకార ఆడిట్ అధికారి డిప్యూటీ రిజిస్ట్రార్ పద్మ.**

**సాగు, కౌలు రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలని ఏకగ్రీవ తీర్మానం**



జన సముద్రం //మునగాల// ప్రతినిధి//తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పై పలు సూచనలు సలహాలు ఇవ్వాలని సూర్యాపేట జిల్లా సహకార సంఘం ఆడిట్ అధికారి పద్మ అన్నారు.మండలంలో తాడ్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రైతు భరోసా అమలు చేయడం కోసం తాడ్వాయి సొసైటీ చైర్మన్ తోగర్ సీతారాములు అధ్యక్షుతన మంగళవారం సంఘం పరిధిలో ఉన్న వివిధ గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సహకార ఆడిట్ అధికారి, డిప్యూటీ రిజిస్ట్రార్ పద్మ పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆలోచనలు రైతులకు వదిలేసిందని రైతుబంధును రైతు భరోసాగా మార్చిందని లోపాలు సవరణలు చేయడం కోసమే రైతుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తుందని ఆమె తెలిపారు. అదేవిధంగా పలువులు కౌలు రైతులు మాట్లాడుతూ రాళ్లు రప్పలు గుట్టలు వెంచర్లు ఇళ్ల స్థలాలు సాగులో లేని భూములకు రైతు భరోసా ఇవ్వద్దని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించింది. సాగు చేసే ప్రతి ఎకరాకు రైతు భరోసా వర్తింపజేయాలని అదేవిధంగా కౌలు రైతులకు తప్పనిసరిగా రైతు భరోసా కల్పిస్తూ వారికి రైతు గుర్తింపు కార్డులు ఇవ్వాలని పలువురు రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు కొల ఉపేందర్ రావు, రైతు సంఘం నాయకులు బుర్రి శ్రీరాములు, సొసైటీ డైరెక్టర్ లు గట్టు ఉపేందర్, మాతంగి సైదమ్మ, సుంకర పిచ్చయ్య, మారం సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రైతులు వేనేపల్లి వీరబాబు, లక్య నాయక్ రైతు సంఘం నాయకులు సైదా వీరబోయి ఎంకన్న,చిర్రా శీను,గోళ్ళపూడి శీను, భూక్యా బిక్షం, కోండమీది గుర్వయ్య, కారింగుల వీరయ్య, సిఇవో నాగేందర్, కోటయ్య, పలువురు రైతులు సోసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రిని పరిపాలన విషయమై విమర్శించిన బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు తాతా గణేష్.

**కెసిఆర్ ప్రవేశపెట్టిన ఆసరా పెన్షన్ ఇంకా ఇస్తున్నారు మీరు ఇస్తానన్న పింఛన్ ఎక్కడ.**

**పక్క రాష్ట్రం జూన్ 4 తారీఖున ఏర్పడింది జులై ఫస్ట్ కి ఎన్టీఆర్ భరోసా ఇస్తున్నారు. . .మరి మీ పార్టీ భరోసా ఎక్కడ?**

**డిసెంబర్ 9వ తారీఖున ఇస్తానన్న వాగ్దానాలు అమలు చేస్తున్నట్ట లేనట్టా.?**

**నీట్ ప్రశ్నపత్ర లీకేజీ విషయంలో మీ ప్రభుత్వ వివరణ ఎక్కడ? ప్రశ్నాపత్ర లీకేజీ విషయంలో మీ ప్రభుత్వ పాత్ర కూడా ఉన్నదా?**



జనసముద్రం న్యూస్ జూలై 2 మహబూబాద్ జిల్లా బయ్యారం బి ఆర్ఎస్ పార్టీ మండల కమిటీ భారీ బహిరంగ లేఖ తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కి బి ఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు తాతా గణేష్ వ్రాయునది ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల గడిచిన మీరు ఇచ్చిన హామీలు ఎక్కడికిపోయినాయి పక్క రాష్ట్రం జూన్ 4 తారీఖు ఏర్పడి జూలై ఫస్ట్ కి వారిచ్చిన హామీలు నెరవేర్చారు. ఎన్టీఆర్ భరోసా మూడు నెలల బకాయిలు కూడా కలుపుకొని నెరవేర్చారు . మరి మీరు పెట్టిన ఆసరా పింఛన్లు రుణమాఫీలు మహిళలకు ఇస్తానన్న 2500 ఎక్కడ ఉచిత బస్సు ప్రయాణంలో మహిళలు జుట్టు పట్టుకొని కొట్టుకుంటున్నారు ఇదేనా మీ ప్రభుత్వ అభివృద్ధి నిరుద్యోగ భృతి ఎక్కడ హామీలు ఎటు పోయినాయి ఉత్తుత హామీలు ప్రజల్లోకి తీసుకెళ్లి గద్దెనెక్కినారా ప్రజల అమాయకులు ఏ వాగ్దానాలు ఇచ్చిన నమ్మి మోసపోతారని విధానంతో అధికారంలోకి వచ్చినారా మరి ఏమయినాయి మీ వాగ్దానాలు బయ్యారం బి ఆర్ఎస్ పార్టీ మండల కమిటీ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నాం కచ్చితంగా మీకు సిద్ధ శుద్ధి ఉంటే వెంటనే మీరిచ్చిన వాగ్దానాలు నెరవేర్చండి ఇప్పటికే మీ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత అనేది ఏర్పడింది మీరు ఇస్తానన్న ఇందరమ్మ ఇల్లు ఏమయినాయి. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ విషయంలో మీ పాత్ర ఉందా ఈ విషయంలో మీ ప్రభుత్వం ఇంతవరకు వివరణ ఇవ్వకపోవడానికి కారణం ఏంటి బి ఆర్ఎస్ పార్టీ ప్రతి జిల్లాకి మెడికల్ కాలేజీలు నిర్మించింది. విద్యార్థులకు నీట్ ఎగ్జాం నుండి మినహాయించి వారికి ప్రత్యేకమైన ఎగ్జామ్ కండక్ట్ చేసి విద్యార్థుల భవిష్యత్తుకు సహకరించాలని బి ఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు తాతా గణేష్ డిమాండ్ చేస్తున్నారు.



## పోడు భూముల రైతులకురుణాలు ఇవ్వాలి

**- DCMS చైర్మన్ కొత్వాల**

కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గిరిజన రైతులకు పంపిణి చేసిన పోడు భూములకు వెంటనే రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని %ణజమీ% చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు బ్యాంకు అధికారులను కోరారు.పాల్వంచ మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలైన ఉల్వనూరు, మల్లారం, లక్ష్మీదేవిపల్లి, బంజర, రేగులగూడెం, చంద్రాలగూడెం ప్రాంతాలకు చెందిన రైతులకు పట్టాలు పంపిణి చేశారని, వారికి సకాలంలో పంట రుణాలు ఇస్తే, వారికి మేలు జరుగుతుందన్నారు. స్థానిక స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా కిన్నెరసాని శాఖ కు కొత్వాల ఆయా ప్రాంతాల రైతులను తీసుకువెళ్ళి, రుణాలపై బ్యాంకు అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ నిరీక్షణ అనంతరం గిరిజనులకు పోడు పట్టాల పంపిణి చేశారనీ, వ్యవసాయ సీజన్ ఆరంభమవుతున్న తరుణంలో వారికి రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉల్వనూరు ప్రాంతం రైతులు ఎక్కువగా పట్టి, వరి, మొక్కజొన్న పంటలు పండిస్తారనీ, వారికి సరిపడా పెట్టుబడులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి నుండి దరఖాస్తులు స్వీకరించి, అర్హులైన పోడు రైతులకు పంట రుణాలు ఇచ్చి, గిరిజనులకు ఆదుకునేలా చర్యలు తీసుకునేలా బ్యాంకు అధికారులు చొరవ చూపించాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కిన్నెరసాని బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కోరనాల వెంకట తేజ, అసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్ రావు, ఉల్వనూరు మాజీ సర్పంచ్ వాసం రుద్ర, మాజీ వార్డ్ మెంబెర్ స్వర్ణలత, కాంగ్రెస్ నాయకులు ముగితె ముసలయ్య, గండు భరత్, తదితరులు పాల్గొన్నారు.





## జెడ్పిటిసిల పదవి విరమణ సన్మాన కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా జులై.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ సందీప్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్తు ప్రత్యేక సమావేశము మరియు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే, అడిషనల్ కలెక్టర్,జిల్లా పరిషత్తు సీఈఓ,డిప్యూటీ సీఈఓ, జెడ్పిటిసిలు,ఎంపిపిలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# హృద్రోగుల గుండెచప్పుడు రామక శ్రీనివాస్

## ఉత్తమ అవార్డులు.. ప్రముఖుల ప్రశంసలు

## ప్రధాని మోడీ చేతుల మీదుగా అవార్డు

## -ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ రామక శ్రీనివాస్





జన సముద్రం న్యూస్, కోహెడ, జూలై 2: (కోహెడ ప్రసాదరావు) ఎంతోమంది హృద్రోగులను ప్రాణాపాయము నుండి గట్టెక్కించి చక్కటి చికిత్స విధానము ద్వారా గుండె జబ్బులను నయం చేస్తూ డాక్టర్ రామక శ్రీనివాస్ ప్రశంసలందు కుంటున్నారు. హనుమకొండ పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామక లక్ష్మణమూర్తి- అనంతలక్ష్మి దంపతులకు జన్మించిన శ్రీనివాస్ చిన్నప్పటినుండే వైద్య రంగంపై మక్కువ పెంచుకొని తండ్రి లాగా పేరు గడించాలని జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారు. ప్రాథమిక విద్యాభ్యాసము నుండి ఇంటర్ వైద్య కోర్సులలో ను రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచి, వైద్య విద్యలో పోస్టు గ్రాడ్యుయేషన్ ఎండి డిగ్రీ ని పొంది హనుమకొండ పట్టణంలో శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేకమంది హృద్రోగులకు, అలాగే పేద ప్రజలకు ఉచితంగాను చక్కటి వైద్య సేవలను అందిస్తూ ప్రజా మన్నలను అందుకుంటున్నారు. 1999లో వరంగల్ పట్టణంలో ప్రాక్టీస్ ప్రారంభించి 25 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భముగా రెండు రోజుల క్రితం గెట్ టుగెదర్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రస్తుతం ఈయనను పలువురు అభినందిస్తూ ఆయన సేవలను కొనియాడుతున్నారు. ఈ సంవత్సరం జనవరి మాసంలో ఈయన సేవలకు గుర్తింపు గాను భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఢిల్లీలో ఉత్తమ అవార్డును అందుకున్నారు.గుండె జబ్బులకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవడంలో రోగులకు సరియైన అవగాహన కల్పించేందుకు గాను, అవగాహన కార్యక్రమాల్ని స్వచ్ఛందంగా ఈయన తన ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నారు. వరంగల్ సెంట్రల్ జైల్లోని ఖైదీలకు గుండె జబ్బుల నివారణకు సంబంధించిన అవగాహన సదస్సును ఆయన నిర్వహించారు. పొగాకు వాడకము ద్వారా కలిగే దుష్ఫలితాలను వివరించి పొగాకు వాడకాన్ని నిషేధించాలని అలాగే దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి దీని ద్వారా సంభవించే గుండె జబ్బుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన పలు అవగాహన కార్యక్రమాల్లో వివరించారు. అలాగే అకస్మాత్తుగా చాతి నొప్పికి గురి అయి గుండెపోటు వచ్చిన సందర్భములో అత్యవసరముగా చేసే చికిత్స అయినా సిపిఆర్ విధానం ద్వారా తిరిగి రోగికి గుండె పని చేసేలా పలువురికి శిక్షణ కార్యక్రమాన్ని ఇవ్వడం ద్వారా ఈయన అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. ఈ విధానంలో శిక్షణ ఇచ్చేందుకు గాను కళాశాలలు ,యూనివర్సిటీలలో అలాగే పలు ప్రజావేదికలలో శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. దశాబ్ద కాలంగా ఈ విభాగంలో ఈయన చేస్తున్న సేవలకు గుర్తింపు గాను, డాక్టర్ శ్రీనివాస్ సహకారంతో హైదరాబాద్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీలత జూలై 1 జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని 2024 సంవత్సరం పోస్టల్ కవర్ ను సోమవారం విడుదల చేశారు.2013 వ సంవత్సరం ప్రపంచ టొబాకో నిర్మూలన దినోత్సవం రోజున ప్రపంచ ఆరోగ్య సంస్థ సీరో ప్రాంతీయ డైరెక్టర్ ప్రత్యేక అభినందన అవార్డును డాక్టర్ శ్రీనివాస్ అందుకున్నారు. 2011 వ సంవత్సరంలో ఎన్సిడిఐఎస్ లో జరిగిన అంతర్జాతీయ సమావేశములో ఆయన శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ చైర్మన్ హెూదాలో పాల్గొని ప్రశంసలు పొందారు. 2013 జనవరి 27న మెడికల్ గ్రాడ్యుయేట్స్ కునిర్వహించిన కమ్యూనిటీ సిపిఆర్ శిక్షణా కార్యక్రమం కు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభినందన అవార్డును అందజేసింది. గుండె పోటుకు గురైన సందర్భములో నిర్వహించే సి పి ఆర్ విధానము లో 12- 12- 2012 రోజున నిర్వహించిన శిక్షణ శిబిరం ఒక్క రోజులోనే నాలుగు వేల మందికి శిక్షణ కల్పించడం తో అత్యంత ప్రతిష్టాత్మకమైన లిమ్కా బుక్ రికార్డును 2014 లో పొందారు. 2018 లో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ ఆన్ కార్డియాలజీ లో పాల్గొన్నారు. అలాగే గోబెల్ హెల్త్ సమ్మేట్ 2014లో ఏఏపిఐ అనే అవార్డును సాధించారు. కమ్యూనిటీ అవేర్నెస్ బుక్ ఆన్ టొబాకో అనే పుస్తకాన్ని తెలుగులో రచించి నా డాక్టర్ రామకృష్ణ 2023 మే 30వ తేదీన తెలంగాణ హార్ట్ హౌస్ లో ఆవిష్కరించిన సందర్భంగా కార్డియాలజీకల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ పి సి రాత్, సి ఎస్ ఐ తెలంగాణ చాప్టర్ అధ్యక్షులు డాక్టర్ వి ఎస్ రామచంద్ర లాంటి ప్రముఖులు హాజరై అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

## ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించాలి: ఏఐఎస్ఎఫ్

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్




జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూలై 2: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణం లోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ.. పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు ను కొన్ని పాఠశాలల్లో వేయడం లేదని వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని కోడిగుడ్డును అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. కొన్ని పాఠశాల భవనాలు శిలావస్థకు చేరుకున్నాయని వాటికి నూతన భవనాలు నిర్మించాలని అన్నారు. మంచి నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయాలని పాఠశాలలో అటెండర్, పీటీ టీచర్ పోస్టులు భర్తీ చేయాలని పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వం చేపట్టిన మన ఊరు.. మన బడి.. పథకం ద్వారా సమస్యలను పరిష్కరించి ప్రతి పాఠశాలలో ఈ పథకం వర్తించేలా ప్రభుత్వ చుడాలని వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, మండల అధ్యక్షకార్యదర్శులు దోమ్మాటి వేణుగోపాల్, జూపాక శివమణి, మండల సహాయ కార్యదర్శి రాపెల్లి రోహిత్, నాయకులు సందీప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రాలో విలీనమైన5 ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంలో విలీనం చేయండి.

## ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు విజ్ఞాపన పత్రం అందజేస్తున్న

## 5 గ్రామపంచాయతీల ప్రముఖులు.



జనసముద్రం జూలై 2 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రిలు జూలై 6వ తేదీన కలవబోతున్నారని ఉభయ రాష్ట్రాల ప్రయోజనాల గురించి చర్చలు జరుపుతారని వార్తలు రావడంతో తమ ఆశలు కూడా నెరవేరతాయని భద్రాచలం సమీప పంచాయతిల ప్రజలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. తెలుగు రాష్ట్రాలు విడిపోకముందు చరిత్ర ప్రసిద్ధిగల దివ్య క్షేత్రమైన భద్రాచలం పట్టణానికి సమీపంలో ఉన్న ఎటపాక, కన్నాయి గూడెం, పి చుకల పాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయితీలు భద్రా చలంతో అనుబంధంగా కలిసి ఉండేవి. రాష్ట్రం విడిపోయినప్పుడు ఈ ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేయడం జరిగింది. ఈ కారణంగా ఏ పని కావాలన్నా భద్రాచలం తో ముడిపడి ఉన్న ఈ గ్రామ పంచాయతీ ప్రజలు తమ పనులు సులువుగా చేసుకోవడం కుదరక ప్రతి పనికి సుమారు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న నియోజకవర్గ కేంద్రమైన రంపచోడవరం పోలేక ప్రజలు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారు.గతంలో కూడా కాకినాడ జిల్లా కేంద్రంగా ఉన్న సమయంలో ఈ ప్రాంత ప్రజలు ప్రతిపనికి కాకినాడ వెళ్లలేక అనేక ఇబ్బందులు పడేవారు. ఈప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన అప్పటి పాలకులు చాలా కాలం తరువాత ఈ ప్రాంతాలను ఖమ్మం జిల్లాలో విలీనం చేయడం జరిగింది. అప్పటినుండి ప్రజలకు ఇబ్బందులు దూరమైనవి.ఇప్పుడు రాష్ట్ర విభజనలో భాగంగా పైన తెలిపిన 5 పంచాయితీలను ఆంధ్రాలో కలపడంతో ఈ ప్రాంత ప్రజలు మళ్లీ అవేకష్టాలు పడుతున్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలవబోతున్న ఈ సమయంలో పైన తెలిపిన ఎటపాక పిచ్చుకలపాడు కన్నాయిగూడెం పురుషోత్తపట్నం గుండాల ఈ ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలోని భద్రాచలం మండలంలో విలీనం చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఇరువురు ముఖ్యమంత్రిలకు విజ్ఞప్తి చేస్తున్నారు. దక్షిణ అయోధ్యగా ప్రఖ్యాతి చెందిన భద్రాచలం సంపూర్ణ అభివృద్ధికి, ఈ ప్రాంత ప్రజల కష్ట నివారణకు, మరియు సీతారామచంద్ర స్వామి వారి దర్శనం కోసం భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యాల కోసం అయిదు పంచాయితీలను భద్రాచలంలో విలీనం చేస్తే ఉభయ రాష్ట్రాలకు సౌకర్యంగా ఉంటుందని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు స్పందించి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ద్వారా ఏపీ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు గారితో చర్చింపజేసి ఈ ఐదు పంచాయితీలను భద్రాచలంలో కలిపే విధంగా కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజలు మరియు ఐదు పంచాయతీలలో నివాసం ఉంటున్న ప్రజలు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గారికి విజ్ఞాపన పత్రం కూడా అందించారు.

# దేవరకొండ పట్టణంలో కళాశాలలకు అనుమతులేవి : ఏబీవీపీ

## దేవరకొండ ఆర్ డి ఓ.కి వినతి పత్రం

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవర కొండ శాఖ



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జులై :2అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున దేవరకొండ ఆర్ డి ఓ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ సభ్యుడు యలమల గోపీచంద్ మాట్లాడుతూ దేవరకొండ, మల్లె పెల్లి లో ఉన్నటువంటి పలు ప్రైవేట్ జూనియర్ కళాశాలలు అనుమతి లేకుండా వారి ఇష్టారాజ్యం ప్రవేట్ జూనియర్ కళాశాలలు నడిపిస్తున్నారు దేవరకొండ నగరంలో పలు జూనియర్ కళాశాలలో అనుమతి లేకుండా నడిపిస్తున్నడంతో కళాశాలల ప్రిన్సిపల్ లు వాళ్ళ ఇష్టానుసారంగా ఏబీవీపీ నాయకులతో మాట్లాడుతూ అడగటానికి మీరెవరు నా ఇష్టం ఉన్నట్టు కళాశాలలో అడ్మిషన్స్ తీసుకుంటూ కళాశాల నడిపిస్తామంటూ విద్యార్థుల నాయకులతో మాట్లాడుతున్న యాజమాన్యాలు. సదరు కళాశాలకు అనుమతి ఉందో లేదో కూడా తెలియని పరిస్థితి దేవరకొండ పట్టణంలో చూస్తున్నాం. భవిత జూనియర్ కాలేజ్ , సత్యసాయి జూనియర్ కళాశాల ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా అడ్మిషన్లు నిర్వహిస్తోంది.డి ఐ ఈ ఓ కి ఫోన్ చేసి మాట్లాడిన నాకేం సంబంధం లేదు నేనేం చేయలేను అంటూ మాట్లాడారు. ఏకంగా ఈ కళాశాలను షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్నారు. ఈ భవనాలకి ప్రతి సంవత్సరం అధికారులు అనుమతి ఇవ్వకుండా విద్యార్థులు ఫీజు కట్టే సమయంలో ప్రవేట్ యాజమాన్యాలతో కుమ్మక్కై డబ్బులు తీసుకుంటూ అమ్ముడుపోతున్న విద్యాధికారులు అనుమతులు ఇస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఈ కళాశాలలో ఫైర్ సేఫ్టీ, అనుమతి ఇచ్చే పరిస్థితి లేదు. కింద షాపింగ్ కాంప్లెక్స్ పైన గృహాల సముదాయం, సత్యసాయి జూనియర్ కళాశాల కాంప్లెక్స్ లో ఫంక్షన్ హాల్ ఉండడంతో నిబంధనల ప్రకారం ఈ కళాశాలకు అనుమతి ఇవ్వడం సాధ్యమే కాదు. కానీ నాలుగైదు సంవత్సరాలుగా విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టే చివరి తేదీ వరకు యాజమాన్యంతో మరుసటి సంవత్సరం నిబంధనల ప్రకారం ఫైర్ సేఫ్టీ, సర్టిఫికెట్లను జతచేస్తామని బోర్డు అధికారులకు లెటర్ ఇచ్చి అనుమతులను తెచ్చుకుంటున్నారు. వాస్తవంగా ఒకే భవనంలో ఇంటర్ డిగ్రీ కళాశాలలను నిర్వహిస్తోంది. బోర్డు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న భవిత కళాశాల,సత్యసాయి కళాశాలను సంద ర్శించి చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. అనుమతులు లేని కళాశాల లు దేవరకొండ లోనే అధికం. దేవరకొండ నియోజకవర్గం లోనే అధికంగా అనుమతి లేని జూనియర్ కళాశాలలు అనుమతి లేకుండా నడుస్తున్నాయి. దేవరకొండ పట్టణంలో సత్యసాయి జూనియర్ కళాశాల, భవిత జూనియర్ కళాశాల, గాయత్రి ఒకేషనల్ జూనియర్ కళాశాల, కొండమల్లేపల్లి పట్టణంలో సాయి ప్రకర్ష ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అనుమతి లేకుండా అడ్మిషన్స్ తీసుకుంటూ కళాశాలలో నడిపిస్తున్నారు. ఈ ఒక్క అనుమతులు లేకుండా నడిపిస్తున్న కళాశాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు రాష్ట్ర శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ దామోజు అమితేష్, సైదులు, సిద్దు, పవన్, చరణ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేవైఎం ఆధ్వర్యంలో తాహసీల్దార్ కు వినతిపత్రం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా జులై.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి పట్టణంలో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరుద్యోగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తాహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భూధాన్ పోచంపల్లి బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ మరియు బీజేపీ నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్,గంగపురం శ్రవణ కుమార్,వంగూరి సిద్దు,ఇట్టామోని బాలు,చిలువేరు నరేందర్,గడ్డం మహేష్,సాయికిరణ్ పాల్గొన్నారు.




## తెలంగాణ ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బండారి లావణ్య ముదిరాజ్ నియామకం

జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ జూలై 2:హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన బండారి లావణ్యను కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ గారు నియమించడం జరిగింది. తన నియమాకానికి సహకరించిన ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ముదిరాజ్ రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలు ముదిరాజ్ మరియు వివిధ జిల్లాల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులకు నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.




## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ

జనసముద్రం //ప్రతినిధి// మునగాల//తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పాఠశాల విద్యాశాఖ నిర్లక్ష్యం మూలంగా పాఠశాలలు ప్రారంభమై గత 20 రోజులు అవుతున్న నేటికీ పాఠశాల విద్యార్థులకు 100% పాఠ్య పుస్తకాలు అందించలేకపోయారని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ అన్నారు. మంగళవారం మునగాల మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ బి సత్యనారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనం పథకంలో విద్యార్థులకు అందించే సన్నబియ్యం నాణ్యత కలిగిన బియ్యం ఇవ్వకపోవడంతో భోజనం రుచిగా ఉండటం లేదని, గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి అని, విద్యార్థులకు కనీస వసతులైన బాత్రూం సౌకర్యం, మంచినీటి వసతి, తరగతి గదుల్లో కూర్చోవడానికి బెంచీలు, ఫ్యాన్లు లైట్లు ఆట వస్తువులు మౌలిక సౌకర్యాలు కల్పించి. ప్రైవేటు పాఠశాలల్లో విచ్చలవిడిగా అధిక రేట్లతో అమ్ముతున్న పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు, షూస్ ఇతర సామాగ్రిని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఏ శివ, ముస్తఫా, వెంకీ చందు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీరాంపురంతండా లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమం

జనసముద్రంన్యూస్, జూలై 2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని శ్రీరాంపురంతండా గ్రామంలో నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా 7,000రూ.లు పెన్షన్ దారులకు ప్రభుత్వం అందజేసింది. ఈ కార్యక్రమంలో దేశావత్ మల్లయ్య నాయక్, ఉప్పుతోళ్ళ రామకృష్ణ , దేశావత్ శ్రీశైలం నాయక్ , దేశావత్ అంజి నాయక్ , దేశావత్ నాగ మల్లయ్య నాయక్ , దేశావత్ బ్రహ్మం నాయక్ మరియు పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు .



## చిన్నవెంకన్నసన్నిధిలో కొవ్వూరు

## ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం (ప్రతినిధి) ద్వారకా తిరుమల, జూలై 2: ద్వారకాతిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శిం చుకున్న. కొవ్వూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారికి పూజలు జరిపించారు. స్వామివారి దర్శనం అనంతరం వేదపం డితులు ముప్పిడి వెంకటేశ్వరరావుకి ఆశీస్సులు అందజేశారు. కొవ్వూరు కూటమి ఎమ్మెల్యే ముప్పి డి మాట్లాడుతూ. తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ తనమీద నమ్మకాన్ని ఉంచి కొవ్వూ రు నియోజకవర్గం అఖండ మెజార్టీతో గెలిపించుకున్నందుకు నాయకుల అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ తనకి ఎంతో ఇష్టమైన ఆరాధ్య దైవం స్వామివారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక నాయకులు,బీసీ సెల్ ఏలూరు జిల్లా సెక్రటరీ కూరాకుల బుజ్జి , గోపాలపురంవాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజీ , బీసీ సెల్ అధ్యక్షులు రేవూరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు.గువ్వల మావుళ్ళరావు, కొలకలూరి రవి, ముప్పిడి అశోక్, గుణ్ణం రవి, వాసిరెడ్డి రామకృష్ణ, ద్వారకాతి రుమలస్థానిక టిడిపి సమన్వయనేతలు, తదితరులు.ఉన్నారు.




## మున్సిపల్ కమిషనర్ కారు అద్దాలు పగులగొట్టిన దుండగులు

జనసముద్రంన్యూస్, జూలై 2, పల్నాడు జిల్లా, మాచర్ల.మంగళవారం తెల్లవారుజామున సుమారు 4గం.10ని.ల సమయంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ అద్దె కారు అద్దాలను గుర్తు తెలియని దుండగులు పగులగొట్టారు .నిన్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చేతివాటం చూపించాడనే కారణంతో సచివాలయ ఉద్యోగి మెఘావత్ బాలు నాయక్ అనే సచివాలయ ఉద్యోగిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కమిషనర్ సస్పెండ్ చేశారు. ఈ కోణంలో ఏమైనా జరిగిందా లేక రాజకీయ కోణమా, లేదా కారు అద్దెకు పెట్టిన కారు ఓనర్ పై ఉన్న కోపంతో ఇలా జరిగిందా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.పూర్తి వివరాలు దర్యాప్తు లో తేలాల్సి ఉంది.



## యర్రబాలెం లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ ల పంపిణీ

### పాల్గొన్న టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, జూలై 2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని యర్రబాలెం గ్రామంలో నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాదెండ్ల బ్రహ్మయ్య, నలబోతుల రవి, రాయంకుల కృష్ణ అలవాల రామారావు, గంధం మల్లయ్య (జనసేన పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షుడు), మిరియాల వెంకటేష్ , మొగిలి శీను , మొగిలి నరేంద్ర మరియు పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, జూలై 2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.

మండల కేంద్రమైన వెల్దుర్తి లో ఉదయాన్నే ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు . గ్రామంలో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు .

# వసంత కాలనీలో మంచినీటి ఎద్దడి కాలనీవాసులు గగ్గోలు

(జనసముద్రం ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, జులై1: ద్వారక తిరుమల వసంత్ నగర్ కాలనీలో మంచినీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్న వసంత కాలనీ ప్రజానీకంగత ఆరు నెలల నుంచి వసంత కాలనీలో సరైన నీటిని 700. కుటుంబాలకు అందించలేని పంచాయతీ అధికారివైనం.మంచి నీటి సదుపాయం లేని పరిస్థితి. కర్మ కాలి నీళ్లు వచ్చిన గాని నీరు ఎప్పుడు ఎర్రగా. కిలిం పట్టిన వాసన. నాచిపట్టి. వస్తూ ఉంటాయి. తరచూ బోరు మోటారు పోతూ ఉంటుంది. కాలనీవాసుల ఆవేదన.700 కుటుంబాలకు నీటిని వదిలే వ్యక్తి సరిగ్గా అందుబాటులో లేకపోవడం. నీళ్లు వదలండి అని చెప్పడం కోసం ఫోన్ చేసి చెప్పలేని పరిస్థితి. తనకి మాత్రం నచ్చిన సందర్భంలో నీళ్లు వస్తే వదిలే వైనం సరైన సమయంలో నీళ్లు వదలకపోవడం. నీళ్లు అరకొరగా వచ్చే పరిస్థితి ఉన్న. వసంత కాలనీలో ఉన్నటువంటి కొంతమంది ధనికుల ఉద్యోగస్తులకే నిత్యం వాటర్ అందిస్తున్నారని కాలనీవాసులు గరం గరం.గుసగుసలు. వసంత కాలనీలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబం మంచినీరు తాగడానికి లభ్యం కాకపోవడంతో అధిక మొత్తంలో మంచినీరు రెండు కిలోమీటర్ల దూరంలోమినరల్ వాటర్ కొనుక్కుని తెచ్చుకుని తాగుతున్న వైనం. ఇవేమీ ముట్టి.మొట్టనట్లు పట్టించు కోలేని పంచాయతీ అధికారులు ఊర్లో ఉన్నారా ఏదైనా ఊరెళ్ళార అనే పరిస్థితి వసంత కాలనీ ప్రజలకు వాటిలింది. పంచాయతీలో సరైన కొత్త మోటర్ తీసుకొచ్చి స్వచ్ఛమైన మంచినీరు వచ్చేటట్లు కాలనీవాసులకు ఏర్పాటు చేయడానికి తగిన మొత్తంలో డబ్బులు లేకపోవడం హాస్యాస్పదం రిపేరింగ్ కూడా అప్పులు తెచ్చుకుని చేపిస్తున్న వైనం కాలనీవాసులు ఫైర్ ద్వారకాతిరుమల కాలనీ వాసులు ఆరవ వార్డు మెంబర్ తేలు జ్ఞానేశ్వరి పెదబాబు. వసంత కాలనీ పురుషులు మహిళలు అందరూ కలిసి సోమవారం ఉదయం.ద్వారక తిరుమల ఎంపీడీవో కార్యాలయం నందు రాతపూర్వకంగా నీటి ఎద్దడి స్వచ్ఛమైన నీరు సమస్యపై వినతిపత్రాన్ని అందించారు ఈ సమస్యపై తగిన చర్య తీసుకోవాలని తాగడానికి శుభ్రమైననీటిని అందించాలని మంచినీటి సమస్యను ఎంపీడీవో మరియు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను తీర్చవలసిందిగా ద్వారకాతిరుమల కాలనీ వాసులు కోరుకుంటు ఎంపీడీవో కార్యాలయంలో తిరుపతి రావుకి కాలనీవాసులు వారి సమస్య ను రాతపూర్వకముగా రాసి సంతకాలు చేసి పత్రం ఇవ్వడం జరిగింది



# అధికారుల నిర్లక్ష్యంతో డయేరియా, విషజ్వరాల కేసులు నమోదైతే వారిపై కఠిన చర్యలు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జులై.2.మునిసిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్సులు ప్రతీరోజు ఉదయం 6 గంటలకే పారిశుధ్య పనులు పర్యవేక్షించాలిశానిటేషన్, త్రాగునీరు సమస్యల నమోదుకు కంట్రోల్ రూమ్మండలస్థాయి అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ఆకస్మిక తనిఖీలు చేస్తా..శానిటేషన్ లో లోపాలుంటే వెంటనే చర్యలు– జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి హెచ్చరికఏలూరు, జిల్లాలో అపారిశుధ్యం, కలుషిత నీరు కారణంగా ఎక్కడైనా డయేరియా, విష జ్వరాల కేసులు నమోదు అయితే సంబంధిత శాఖల అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అధికారులను హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం జిల్లాలో శానిటేషన్, త్రాగునీరు, తదితర అంశాలపై జిల్లా అధికారులతో కలిసి మునిసిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల సీజన్ లో పారిశుధ్యం, త్రాగునీరు, దోమల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ప్రజల సమస్యలు నమోదు కోసం ఏర్పాటుచేసిన 9491041188 నెంబర్ కు శానిటేషన్, దోమల సమస్య, త్రాగునీటి కలుషితం పై పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. జిల్లాలో ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమాలు పూర్తి స్థాయిలో నిర్వహించాలని, ఎక్కడా డయేరియా కేసులు నమోదు కాకుండా పూర్తిస్థాయిలో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా డయేరియా కేసులు నమోదు అయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానన్నారు. పట్టణ ప్రాంతంలో మునిసిపల్ కమిషనర్లు, గ్రామ ప్రాంతాలలో పంచాయతీ కార్యదర్సులు, ఈఓ పిఆర్డీలు ఉదయం 6 గంటల నుండే హాజరై పారిశుధ్య పనులు పర్యవేక్షించాలన్నారు. తాను పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఎక్కడైనా అధికారుల అలక్ష్యం కారణంగా డయేరియా కేసులు నమోదైతే వారిపై చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామ, పట్టణ ప్రాంతాలలో త్రాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులు అన్ని శుభ్రం చేయాలనీ, క్లోరినేషన్ అనంతరమే త్రాగునీరు సరఫరా చేయాలన్నారు. ఎక్కడైనా త్రాగునీరు పైప్ లైన్లు వద్ద డ్రైనేజ్ పైప్ లైన్లు లీకేజి కారణంగా త్రాగునీరు కలుషితం అవుతుందని, అటువంటివి గుర్తించి త్రాగునీరు కలుషితం కాకుండా వెంటనే లీకేజ్ లు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీలలో మురుగు నీరు నిల్వ



లేకుండా సిల్ట్ తీసి, ప్రతీ రోజు శుభ్రం చేయించాలని, అనంతరం దోమల నిర్మూలనకు మలాథియాన్, అబెట్ చెల్లించాలన్నారు.ప్రతీ పట్టణ , గ్రామ ప్రాంతాలలో దోమల నిర్మూలనకు ఫాగింగ్ చేయించాలన్నారు. రోడ్లపై వర్షపు నీరు, చెత్త నిల్వ లేకుండా పారిశుధ్య కార్మికులతో ప్రతీ రోజు శుభ్రం చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్సులు తప్పనిసరిగా వారు పనిచేసే ప్రదేశంలోనే నివాసం ఉండాలన్నారు. శానిటేషన్, కలుషిత త్రాగునీరు, దోమల సమస్యలపై ప్రతీరోజు దినపత్రికలలో ప్రచురించబడే వార్తాంశాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలను రిజాయిండర్ గా పత్రికల వారికి పంపాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించాలని కలెక్టర్ వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ఆర్ డబ్ల్యూ ఎస్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ సత్యనారాయణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ, ప్రభృతులు పాల్గొన్నారు.

# నూతనంగా ఏలూరు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి శుభాకాంక్షలు తెలియజేసిన రెడ్డి అప్పల నాయుడు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జులై 2ఏలూరు జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కె.వెట్రి సెల్వి గారిని ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు జనసేన నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా మీడియాతో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఏలూరు జిల్లాకి నూతనంగా వచ్చిన కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అందరీ తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని, వారు కూడా యాక్టివ్ గానే స్పందించి, వచ్చేది వర్షాకాలం కాబట్టి డయారియా లాంటి వ్యాధులన్నీ కూడా వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది కాబట్టి వారిని కలిసి విన్నవించడం జరిగిందని, దీనికి వారు కూడా స్పందించి మీకు ఏదైనా సమస్యలుంటే మాతో చెప్పవచ్చని సానుకూలంగా స్పందించారు.. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అనేది రెండు జిల్లాలుగా ఉన్నా సరే ప్రశాంతమైన వాతావరణం ఉన్న జిల్లా ఇది.. మంచి ఆఫీసర్లు కూడా రావడానికి మంచి పరిణామంగా భావిస్తున్నామని,మంచి నైపుణ్యం కలిగిన కలెక్టర్ గారు యాక్టివ్ గా ప్రజా సమస్యలు తెలుసుకొని పనిచేయడం చాలా శుభకరమని అదేవిధంగా పంచాయతీరాజ్ మంత్రి గా డిప్యూటీ సీఎం గా మా అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉండడం చాలా శుభకరం.. ఎందుకంటే రూరల్ పరిధిలో వాటర్ ప్రాబ్లం గాని, రోడ్డు ప్రాబ్లం గాని, డ్రైనేజీ సమస్యలు గానీ వ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంది కాబట్టి అనేక



సమస్యల మీద పరిష్కారం కోసం కృషి చేసేలా మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు పదేపదే చెప్తున్నారు.. ఆయన అనేక డిపార్ట్మెంట్లో సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.. ఈ పక్షంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో అనేక సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు, ప్రోగ్రాం కమిటీ ఇంచార్జ్‌లు రెడ్డి గౌరీ శంకర్,వీరంకి పండు, మీడియా ఇంచార్జ్ జనసేన రవి తదితరులు పాల్గొన్నారు..



## ఏ. పీ. పి. టీ. డి. ఏం వై డి కె అసిస్టెంట్ కమిషనర్ కే. శ్రీనివాసరావు పదవీ విరమణ కార్యక్రమం

### -పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్యం

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూలై 02 ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఎం వై డి కె అసిస్టెంట్ కమిషనర్ మరియు డి. ఎం కె .శ్రీనివాసరావు పదవీ విరమణ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్యం కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొని ఖరీదైన బంగారు కలర్ శాలువాతో సన్మానించి గజమాలతో పదవీ విరమణ శుభాకాంక్షలు వారి బృందంతో తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి ఇ ఏ కుటుంబం 8,88,888 మంది ప్రత్యేక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు ట్రాఫిక్ విభాగం ఏఎస్ రాయుడు కి శాలువాతో సన్మానించి పూలమాలతో శుభాకాంక్షలు తెలిపారు టి . వై.ఆర్ అసిస్టెంట్ డిస్పాచ్ క్లర్క్ వెంకటేష్ వారికి శాలువాతో సన్మానించి పూలమాలతో శుభాకాంక్షలు తెలిపారు అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పదవీ విరమణ పొందుతున్న పలువురు ఉద్యోగులకు ప్రత్యేకమైన బహుమతుల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ బాధను కలిగించినప్పటికీ వారు అందించినటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో సంతోషాన్నిస్తూ అవకాశం దైవ నిర్ణయం పదవి విరమణ పొందిన ఉద్యోగులందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో భోగ భాగ్యాలతో సకుటుంబ సమేతంగా వర్ధిల్లాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి.ఇ . ఏ. రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం తెలిపారు



## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని వినతి

జనసముద్రంన్యూస్, జూలై 2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,మాచర్ల,వెల్దుర్తి.

దశాబ్దాల కాలంగా మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అభివృద్ధి పదంలో నడిపించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించారు. మంగళవారం సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వరికపూడిశెల ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి సాగు త్రాగు నీటి అవసరాలను తీర్చాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీపై ఉందని ఆయన చెప్పారు. మాచర్ల పురపాలక సంఘ ప్రజల దాహార్తిని శాశ్వతంగా పరిష్కరించేందుకు బుగ్గవాగు స్కీం ద్వారా పైపులైను నుండి పురపాలక సంఘ ప్రజలకు తాగునీరు అందించాల్సి ఉందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా నియోజకవర్గం పరిధిలోని ప్రతి గ్రామంలోని ఇంటింటికి తాగునీరు కొళాయిలు ఏర్పాటు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు .అలాగే మాచర్ల నియోజకవర్గ ప్రజలకు మంచి వైద్యం అందించటం కోసం మల్టీస్పెషల్టి ఆసుపత్రిని నిర్మాణం చేయటం తో పాటు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాల్సి ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు .

# బీద కుటుంబంనకు బియ్యం నిత్యావసరం సరుకులు అందజేత



జనసముద్రం ప్రతినిధి దేవరకొండ జులై :2

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సభ్యులు మంచూరి ఉత్తన్న రిటైర్డ్ లైబ్రరియన్ తన పుట్టినరోజు సందర్భంగా ఇండ్లలో పాచి పనిచేసుకునే బీద కుటుంబంనకు 25 కిలోల బియ్యం, నిత్యావసరం సరుకులు అందజేసినారు అని సంఘం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి తాడిశెట్టి నర్సింహా, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య తెలియజేస్తూ ఉత్తన్న శతమానం భవతి అని దీవించినారు. ఉత్తన్న మాట్లాడుతూ పుట్టినరోజు ఒక బీదకుటుంబంనకు సహాయం చేయడం ఆనందంగా వుంది,నాకు ఈ అవకాశం కల్పించిన సంఘ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో వనం బుచ్చయ్య, ముసిని వీరయ్య, జంపాల యాదగిరి, అలంపల్లి శ్రీనివాసులు,రిటైర్డ్ వార్డెన్ బలరాములు తదితరులు పాసలుగోన్నారు.

# యూత్ కాంగ్రెస్ అవేస్ చిస్తీ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దగ్ధం




యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై. 02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్తీ మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం గద్దెనెక్కి 10సంవత్సరాల పాలనలో 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి నేటి వరకు ఉద్యోగాలు కల్పించలేదని అన్నారు. ఉద్యోగాలు కేంద్రంలో ఎవరైతే ఇస్తారో వాళ్ళను కాదనకుండ ఇప్పుడు బీజేపీ పార్టీ ధర్నాలు ఉద్యోగాలు కల్పించాలని ధర్నాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీ కేవలం హిందూ ముస్లిం. ఇండియా పాకిస్థాన్ గుడి మసీద్ అని చెప్పుడు తప్ప ఏ ఒక్క యువతకు ఉద్యోగాలు కల్పించలేదని,కేవలం కులాల మతాల పేరు మీద రాజకీయం చేయడం తప్ప చేసిందేమి లేదని మండి పడ్డారు. ఇక పోతే బీజేపీ వాళ్ళు దమ్ము ధైర్యం ఉంటే,కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ ఇంటి ముందు ధర్నాలు నిర్వహించాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే 6గ్యారంటీలు అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ లు జారీ చేస్తూ ఉద్యోగాలు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ యేనని అన్నారు. మళ్ళీ ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే బీజేపీ వాళ్లకుపుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్,పిసిసి కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,కౌన్సిలర్ ఈరపాక నర్సింహ,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్,పడిగేలా ప్రదీప్,డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్,సలావొద్దీన్,గంగా,పుట్ట గిరీష్,కైరంకొండవెంకటేష్, రఘుబాబు,సాయికిరణ్,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన మహెూత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి



జన్నారం మండల విలేకరి, జనసముద్రం, జూలై 2

జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో వన మహెూత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని జన్నారం ఎంపీడీవో శశికళ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం జన్నారం మండలంలోని పలు గ్రామాల శివారులలో మొక్కలు నాటేందుకు సిద్ధం చేసిన గుంతలను ఆమె పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా గుంతలలో మొక్కలు నాటనున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సింగడి రమేష్, ఈజీఎస్ ఎపిఓ రవీందర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పెబ్బేరు టౌన్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా జి.సురేష్



జనసముద్రం వనపర్తి జిల్లా న్యూస్ జులై 02
పెబ్బేరు టౌన్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ కర్నూల్ జిల్లా యూనియన్ బ్యాంక్ బదిలీ అయ్యారు పెబ్బేరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ పోస్ట్ కలికవడంతో కొత్త మేనేజర్ జి.సురేష్ వచ్చారు.

మేనేజర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ప్రజలకు మంచి సర్వీస్ ఇస్తుంది. యూనియన్ బ్యాంక్ ఖాతాదారులు ఎలాంటి సమస్య వచ్చిన బ్యాంక్ ఎంప్లాయిస్ కానీ నేను కానీ పరిస్కరిస్తాం అంటూ చెప్పారు

తెలంగాణ ప్రభుత్వం రైతులకు 2 లక్షల రుణ చేపట్టిన కార్యక్రమం బ్యాంక్ వలకు ఆర్డర్స్ రాగానే రైతునకు ఖాతాలో డబ్బుల జామచేస్తాం, అదే విధంగా యూనియన్ బ్యాంక్ ఖాతాదారులు కొందరు రైతు క్రాప్ లోన్ మొండి బక్కయి ఉంటె వెంటనే క్రాప్ లోన్ రీనవల్ చేసుకోండి, క్రాప్ లోన్ రీనివల్ చేసుకుంటే రుణ మాఫీ సమయంలో సులభంగా ఉంటుంది అన్ని చెప్పుకొచ్చారు.

# భువనగిరిలో బిజెపి బిజెవైఎం ధర్నా



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 02,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బిజెపి బిజెవైఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నిరుద్యోగుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని జాబ్ క్యాలెండర్లను విడుదల చేయాలని ఖాళీగా ఉన్న 25 వేల టీచర్ల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,నాయకులు రత్నాపురం బలరాం, రమేష్,కోటేష్,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే జమ్మికుంట మండల సర్వసభ్య సమావేశం






జనసముద్రం న్యూస్
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: 2 జూలై

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట మండల ప్రజా పరిషత్తు కేంద్రంలో నేడు (బుధవారం) చివరి మండల సర్వసభ్య సమావేశం జరగనుంది.

జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యం.పి.పి. దొడ్డె మమత అధ్యక్షతన ఈ సర్వసభ్య సమావేశం జరగనుందని ఎంపీడీవో భీమేష్ మాట్లాడుతూ ఒక ప్రకటనలో తెలిపారు.

జమ్మికుంట మండలంలోని ఎంపీటీసీ సభ్యులకు ఇది చివరి సమావేశమని, యంపిటీసీ సభ్యులకు ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఉంటుందని, సభ్యులు నిర్ణీత సమయానికి హాజరుకావాలని యంపీడీవో కోరారు.

# తెలంగాణ గ్రామీణ మీ- సేవాల ద్వారా (CSC) డిజిటల్ ఇండియా నిర్వాహకులకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి



జనసముద్రం వనపర్తి జిల్లా న్యూస్ జులై 02:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా మంజూరు చేస్తున ప్రతి గ్రామానికి మీ సేవా కేంద్రాలను మహిళ సంఘాలకు కేటాయించడం సరికాదు అన్ని, CSC డిజిటల్ ఇండియా నిర్వాహకులు, జిల్లా జాయింట్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ డిమాండ్ లతో కూడా వినతి పత్రం అందజేశారు.

వనపర్తి జిల్లాలోని వివిధ గ్రామాలలో కమాన్ సర్వీస్ సెంటర్ (CSC)ల ద్వారా పది సంవత్సరాలు నుంచి పలురకాల కేంద్ర, మరియు రాష్ట సర్వీసులను ప్రజలకు చేరవేసే దశలో VLE పూర్తిగా కృషి చేస్తున్నారు, ఇప్పటి వరకు ఆర్థికసర్వే, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి, కిసాన్ యోజన, ekyc, మరియు ఆరోగ్యశ్రీ మొదలైన సర్వీసులను ఎప్పటికాపుడు కేంద్రం, రాష్ట ప్రభుత్వాల ఆదేశాలమేరకు VLE లు క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా మా విధులు నిర్వహించటం జరిగింది. ఈ సర్వీసులే కాకుండా గ్రామాల్లోని పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నప్పటికీ ఇంటింటికీ ఫించన్ సైతం CSC డిజి పేద్వారా అందజేస్తున్నాము. ప్రస్తుతంరాష్ట్రప్రభుత్వం ప్రతిగ్రమంలో మీ-సేవా కేంద్రాలను మహిళ సంఘాలకు ఏర్పాటు చేయడం సరికాదు అన్ని, VLE నష్టపోతారు, అందుకు మీ సేవా కేంద్రాలు కూడా CSC నిర్వాహకులకు మంజూరు చేయాలి అన్ని వనపర్తి జిల్లా VLE ల సంఘం డిమాండ్ చేశాయి. CSC మరియు మీ సేవా కేంద్రాలు కూడా VLE కే మంజూరు చేస్తే పూర్తి స్థాయి డిజిటల్ ఇండియా ప్రతి గ్రామలో ప్రజలకు సర్వీస్ లను అందిస్తాం అన్ని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో VLE వనపర్తి జిల్లా అధ్యక్షుడు పి.విజయకుమార్, ఉపాధ్యక్షుడు బి.రమేష్ సోషల్ మీడియా కన్వీనర్ మల్లెపూల గోపాలకృష్ణ మరియు కృష్ణయ్య, జోగు రామ్, Ch.వెంకటేష్, బోరేలి రాముడు, బాలరాజు, ఆఫ్రీద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, మౌలిక సౌకర్యాలు తప్పనిసరి



జనసముద్రం వనపర్తి జిల్లా న్యూస్ జులై 02.

అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, వంటి కనీస మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సౌకర్యాల ఏర్పాట్లు పై జిల్లా సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ అధికారులతో బేటి అయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ జిల్లా లోని అంగన్ వాడి కేంద్రాల్లో ఎక్కడెక్కడ మరుగుదొడ్లు, తాగునీటి వసతి అవసరం, ఉందో గుర్తించి వాటిలో వేగంగా నిర్మాణాలు ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్పందిస్తూ 154 అంగన్వాడి కేంద్రాలలో తాగునీటి వసతి 10 కేంద్రాలలో అప్డేషన్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆయా కేంద్రాల్లో వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ బడులలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వారం గడువు లోపు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వేగవంతంగా నాణ్యతగా పనులు పూర్తి చేయాలని అన్నారు.

# చొప్పదండి పట్టణ ఏబివిపి నూతన కార్యవర్గం ఎన్నిక





చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి ఎబివిపి నగర కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన నగర కార్యదర్శిగా భీమనాథిని వరుణ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విభాగ కన్వీనర్ అజయ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్నది విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది. నేటికీ 76 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించింది. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు. అనంతరం విభాగ్ కన్వీనర్ అజయ్ చొప్పదండి నూతన నగర కార్యవర్గాన్ని ప్రకటించారు. చొప్పదండి నూతన నగర కార్యదర్శిగా భీమనాథిని వరుణ్ ని నియమించారు ఉపాధ్యక్షులుగా బినవేని అజయ్, సాయి కిరణ్, సిద్ధార్థ, మల్లికార్జున్, పిట్టల శ్రీనివాస్, ఖైఫ్ సంయుక్త కార్యదర్శిగా పిట్టల ఆదర్శ్, బండారి సాయిరాం, ప్రభాకర్, విష్ణు, హైట్ల రాహుల్, జప్ప కుమార్ హాస్టల్స్ ఇన్చార్జిగా అభినయ్, సాయి సోషల్ మీడియా ఇంచార్జ్ గా శ్రీహరి, మహేష్ కార్యవర్గ సభ్యులుగా సంజయ్, అభినయ్, శ్రీశాంత్, శ్రవణ్, రాహుల్, లక్ష్మీ ప్రసాద్, నవదీప్, క్రిష్, రాకేష్, బిరేందర్ నియమితులయ్యారు.. అనంతరం నగర కార్యదర్శి బీమానతి వరుణ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ముందుండి జాతీయ భావాలలో పెంపొందించడంలో నావంతు పాత్ర పోషిస్తానని తెలియజేశాడు. నగర కార్యదర్శి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూసల విష్ణుజిల్లా ఎస్ఎఫ్ డి కన్వీనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇక పల్లెలకు రానున్న ఎలక్ట్రిక్ బస్సులు






జనసముద్రంన్యూస్ 2 జూలై
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:

తెలంగాణలోని పల్లెలకు ఇక ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరంలో ఇప్పటికే ఎలక్ట్రిక్ బస్సులు నడుపుతున్న విషయం విధితమే. ఇకనుండి గ్రామీణ ప్రాంతాలకు ఎలక్ట్రిక్ బస్సు సర్వీసును రాష్ట్రవ్యాప్తంగా నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్ – విజయవాడ మధ్య ప్రయోగాత్మకంగా గరుడ ప్లస్ కేటగిరీలో 10 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ నడిపింది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించాలని యోచిస్తుంది. దీంతో పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సూపర్ లగ్జరీ కేటగిరీలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్సులు నడవనున్నాయి.

కొత్తగా 450 ఎలక్ట్రిక్ బస్సులు రాష్ట్రానికి రానున్నాయని, మరో వారం రోజుల తర్వాత దశలవారీగా ఈ బస్సులు రోడ్డెక్కనున్నాయని తెలిపింది. హైదరాబాదు నుండి నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, సూర్యాపేట మధ్య కొత్త ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తాయని తెలుస్తోంది. నేషనల్ ఎలక్ట్రిక్ బస్ కార్యక్రమం కింద తెలంగాణకు 450 బస్సులు మంజూరైనట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. అదేవిధంగా హుజురాబాద్ నుండి జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలోని ఆయా గ్రామాలలకు ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెచ్చేందుకు సర్కారు విశ్వ ప్రయత్నాలు చేయనున్నట్లు సమాచారం.

# ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి

## ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ,బిఆర్ఎస్వి విద్యార్థి సంఘాల డిమాండ్.







జనసముద్రం జూన్ 02: డిండి:-

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ మరియు కళాశాల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రిన్సిపాల్ కర్ణాకర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ,బిఆర్ఎస్వి విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఎదుట మంగళవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కర్ణాకర్ రెడ్డి విద్యార్థులనుఅసభ్య పదజాలంతో దూషిస్తూ,అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, కళాశాలలో గ్రూపులను ప్రోత్సహిస్తూ,విద్యార్థుల విద్యకు ఆటంకంకల్పిస్తున్నాడని ఆరోపించారు.


ఇంటర్మీడియట్ పరీక్షల్లో 100 మంది విద్యార్థులు ఫెయిల్ కావడానికి ప్రిన్సిపాల్ నిర్లక్ష వైఖరి కారణమని అన్నారు. కళాశాలలోని నిధులను దుర్వినియోగము చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలో ప్రత్యేకంగా కొన్ని ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులను దోపిడీ చేస్తున్నారని అవినీతిఅక్రమాలపైప్రశ్నించినవిద్యార్థులపై,సిబ్బంది పై దాడులకు సైతం పాల్పడుతున్న ప్రిన్సిపాల్ పై సమగ్ర విచారణ చేయించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు బల్ముల ప్రేమ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు సురిగి వినయ్,నాయకులు కాంపల్లి భాను,బొల్లెఅరవింద్,వెంకటేష్,దేవేందర్,ఉదయ్,శ స్వాంత, నవీన్,సిద్దు,అరుణ్,శివ,బన్నీ,రవి తేజ, రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న ముక్కా వరలక్ష్మి

రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్ జులై 02
ఆంధ్రప్రదేశ్ రైల్వే కోడూరు నియోజకవర్గం
చిట్వేలు మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ పున: ప్రారంభం చేసిన ముక్కా వరలక్ష్మి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సురక్షిత త్రాగునీటి కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి పున: ప్రారంభించిన లిరైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ శ్రీ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అనంతరం ఆమె మాట్లాడుతూ మమ్ములను నమ్ముకున్న వారిని కంటికి రెప్పలా చూసుకుంటాం అంతేకాకుండా పలు గ్రామాలలో ఎలాంటి సమస్యలు అయినా తీర్చదిత్తేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు మరియు ఎంపీటీసీ



నాగార్జున, మాజీ ఎంపీటీసీ శివ ప్రసాద్ రాజు, రాజుగుంటి నరసింహ, చర్లపల్లి రంగయ్య, పోతినేని వెంకటరావమ, తుర్ర ఈశ్వరయ్య, మిన్నా గొబ్బిళ్ళ చంగల్ రాయుడు , మాదాసు నరసింహ, కందులు వారి పల్లి రాజా,మన్మధ, బాజీ, మధు,




శివ,గురు, సింగమాల రఘునాథ్ రెడ్డి, సింగమల మహేందర్ రెడ్డి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, గిరీష్, రాహుల్, పోలసాని కిరణ్ కుమార్, లింగాల వెంకటేష్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# వీర్లంకపల్లి గురుకుల పాఠశాల సమస్యలపై దృష్టి

## సమస్యలను అడిగి తెలుసుకున్న టిడిపి నాయకులు

గోకవరం జన సముద్రం న్యూస్ జూలై 2
వీర్లంకపల్లి గ్రామంలోని డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన గోకవరం టిడిపి నాయకులు. మంగళవారం నాడు ప్రిన్సిపాల్ మంజులా వేణిరాణిని కలిసి అక్కడ ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గురుకుల పాఠశాల కరెంటు సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటుందని ప్రిన్సిపాల్ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ఎటు చూసిన విపరీతమైన గడ్డి, తుప్పలు పెరిగిపోయి పాములు బెడద అధికంగా ఉందని ఆమె నాయకులు దృష్టికి తీసుకువచ్చారు.తక్షణమే తుప్పలను తొలగించవలసిందిగా స్థానిక ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించిన




నాయకులు. అదేవిధంగా గడ్డి మందును స్ప్రే చేయించే విధంగానాయకులు చర్యలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జిలు ఉంగరాల రాము, కన్నబాబు,కడపా



భరత్ కుమార్, రంప ఎర్రం పాలెం సర్పంచ్ బాదంపూడిహర్షిత ప్రకాష్, నారా ప్రసాద్,గోకవరం మండల టిడిపి మీడియా కోఆర్డినేటర్ కొంగరపురాజు తదితరులు పాల్గొనడం జరిగింది

# గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన టిడిపి నాయకులు

## రోగులకు మెరుగైన చికిత్స అందించాలి: గోకవరం తెదేపా నాయకులు

గోకవరం జన సముద్రం జూలై 2
ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని స్థానిక ప్రభుత్వ వైద్యులను టీడీపీ నాయకులు కోరారు. గోకవరం సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఉన్నటువంటి సమస్యలను ఆస్పత్రి ప్రధాన వైద్యురాలు డాక్టర్ వనజా కుమారిని మంగళవారం నాడు గోకవరం మండల టీడీపీ క్లస్టర్ అధ్యక్షులు ఉంగరాల రాము, కన్నబాబు, అడపా భరత్ కుమార్, సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్లో ఉన్న రోగులను పరామర్శించి, అక్కడికి వచ్చిన రోగులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రధాన అంశాలను డా.వనజా కుమారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రధానమైన ఆపరేషన్ లు జరగాలంటే సర్జన్ అవసరం ఎంతైనా ఉందని ఆమె నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా ఆపరేషన్







థియేటర్ వద్ద వర్క్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని దానితో పాటు రెండు ఏసీలు అవసరం కూడా ఉందని ఆమె విన్నవించారు. ప్రతి మంగళవారం సదరన్ క్యాంపు వచ్చే డాక్టర్ ప్రదీప్ సుందర్ వైద్యం కోసం రోగుల సంఖ్య అధికంగా ఉంటుందని పలు రోగులు నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. రానున్న కాలంలో ఆయన సేవలు గోకవరం ఆస్పత్రికి పొడిగించాలని రోగులు కోరారు. ఈ సందర్భంగా ప్రదీప్ సందర్భంగా నాయకులు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. జనరల్ ఫిజీషియన్ డా.రోజా చైతన్య, చిల్డ్రన్స్ డా. ఝాన్సీ రాణి, ఎనస్తీసియన్ డా. రామలక్ష్మిలను కలిసి రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి కావలసిన ప్రాథమిక సదుపాయాలను అందించడం కోసం స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టిలో తక్షణమే ఉంచుతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తంటి కొండ దేవస్థాన మాజీ చైర్మన్ బద్దిరెడ్డి బాబి , రంప యర్రంపాలెం సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్,నారా ప్రసాద్, బద్దిరెడ్డి రవి, టిడిపి మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు, బోలగుండ రాజారెడ్డి, పళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు డిండిలో ఘన స్వాగతం

జనసముద్రం జూలై 02:డిండి:-
నాగర్‌కర్నూల్‌జిల్లాలోనిఅచ్చంపేటనియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంక్షేమ కార్యక్రమాలకు,శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు గావించుటకు గాను మంగళవారం హైదరాబాద్ నుండి అచ్చంపేట నియోజకవర్గానికి తరలి వెళ్తున్న సందర్భంలో నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డిండి గ్రామానికి సంబంధించిన కొన్ని అంశాలపై మంత్రి సీతక్కకు వినతి పత్రాలు సమర్పించినారు. గ్రామపంచాయతీ కార్మికులు వేతనాల గురించి స్థానిక పారిశుద్ధ్య కార్మికులు మంత్రికి వినతి పత్రాన్ని అందించారు.అనంతరం స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలో గల రాజీవ్ విగ్రహానికి మంత్రి



సీతక్క అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్,మహమ్మద్అబ్దుల్ఖాదర్,పోలవెంకటేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్ భీముడు,అవుట మల్లేష్,



ఉమర్, మహమ్మద్ ఖయ్యూం,కర్నాటి అజయ్, శ్రీకాంత్,బాబా,షబ్బీర్,యాసీన్,తుమ్మలలక్ష్మారెడ్డి, మాధవ్‌గౌడ్,సాలయ్య, పర్వతాలు,గెలువయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిరుద్యోగులను ఆదుకోవాలి-మాలోత్ వినోద్ కుమార్ జాదవ్

## -బీజేవైఎం మండల అధ్యక్షుడు బొమ్మల రామారం మండలం



యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.02)
జనసముద్రం న్యూస్ బొమ్మలరామారం మండల కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో బొమ్మలరామారం మండల తహసీల్దార్ కి నిరుద్యోగులను ఆదుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.వెంటనే మెగా డిఎస్సిని నిర్వహించి అందులో మహిళలకు 33% ఉద్యోగాలు ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది.నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతిని రాష్ట్రప్రభుత్వం వెంటనే చెల్లించవలసిందిగా కోరడం జరిగింది.గ్రూప్ 2 ,3 పోస్టులను పెంచి వెంటనే పరీక్షలు నిర్వహించాల్సిందిగా కోరడం జరిగింది.ఇట్టి కార్య క్రమంలో బొమ్మలరామారం యువమోర్చా అధ్యక్షుడు మాలోత్ వినోద్ కుమార్ జాదవ్,జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు సదానందం గౌడ్,జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు గణేష్,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, రాష్ట్ర నాయకులు రామా గౌడ్,మండల ఉపాధ్యక్షులు భాస్కర్,మండల ప్రధాన కార్యదర్శి మహేష్ ,బాను,ప్రశాంత్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.





# నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి:బిజెవైఎం

యాదాద్రి భువనగిరి జిల్లా
జులై.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల బీజేవైఎం అధ్యక్షులు కాసగోని వంశీ గౌడ్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెవైఎం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షులు పొట్ట నవీన్ కుమార్,బిజెపి నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - యువమోర్చా మండల అధ్యక్షులు మొగిలి మహేష్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా యువమోర్చా చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి తహసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది
ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల మండల అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపిటిసిలు తోటకోటేష్ గొర్లగట్టయ్య, సీనియర్ నాయకులు సింగిరెడ్డి కిట్టు గౌడ్ భూమిరెడ్డి మధుసూదన్ రెడ్డి దొంతసారపు సంపత్, దాసరి వంశీ గాండ్లవేణు, అఖిల్ రాజు రాములు తదితరులు పాల్గొన్నారు

# వాహనాలను జాగ్రత్తగా నడపాలి

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జులై 2
వాహనదారులు వాహనాలను జాగ్రత్తగా నడపాలని జన్నారం మండల సెకండ్ ఎస్సై సర్కార్ సూచించారు. మంగళవారం సాయంత్రం జన్నారం పట్టణంలోని ప్రధాన రహదారిపై పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రతి వాహనదారుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్ కాగితాలను వెంట ఉంచుకోవాలన్నారు.
ఈకార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.



# జూలై 3వ తేదీ జరుగుతున్నబిఆర్ఎస్ సమావేశాన్ని జయప్రదం చేయండి.



## బిఆర్ఎస్ లీడర్ ఆకోజు సునీల్ కుమార్..

జనసముద్రం జూలై 2 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.
బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం రేపు దుమ్ముగూడెం మండలంలోని గంగోలు గ్రామం వద్ద వివిఆర్ ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు జరుగుతుందని అట్టి సమావేశానికి భద్రాచలం మండల పార్టీ నాయకులు. కార్యకర్తలు. విద్యార్థి. యువజన. అనుబంధ సంఘాల నాయకులు. ఉద్యమకారులు. బిఆర్ఎస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# అటవీ ఆంక్షలు ఎత్తివేసే వరకు ఆందోళన

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 2.
అటవీ ఆంక్షలు ఎత్తి వేసే వరకు ఆందోళన నిర్వహిస్తామని జన్నారం పట్టణానికి చెందిన సామాజికవేత్త భూమాచారి అన్నారు. అటవీ ఆంక్షలు ఎత్తి వేయాలని వేయాలని భూమా చారి చేపట్టిన పాదయాత్ర మంగళవారం జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో జరిగింది. అటవీ ఆంక్షలు ఎత్తివేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



# భక్తులకు ఇబ్బందులు లేకుండా సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలి

## -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్




యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై.02, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ పరిధిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా వరంగల్ జాతీయ రహదారిపై ప్రతినిత్యం వేలాది వాహనాలు లక్షలాది మంది ప్రయాణం చేస్తున్నారని రేణుక ఎల్లమ్మ ఆలయంతో పాటు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తుల రద్దీ కూడా పెరగడం కారణంగా ప్రతినిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ,మరియు సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆయా టీచర్ల అక్రమ తొలగింపు సరికాదు

కామేపల్లి, జనసముద్రం జూలై 2:
65 సంవత్సరాలు వయసు నిండిదని అంగన్వాడి ఆయాలను,టీచర్లలను అక్రమంగా తొలగించటం సరికాదని అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు లక్ష్మి మణి అన్నారు. మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ. 65 సంవత్సరాలు నిండిన ఆయాలను అంగన్వాడీ టీచర్లను అంగన్వాడి సెంటర్ కు రావద్దు అంటూ నిబంధనలు పెట్టడం సరికాదని అన్నారు. ప్రభుత్వపరంగా పదవి విరమణ చేయించి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేసే వరకు విధులకు హాజరవుతూనే ఉంటారని పేర్కొన్నారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు యూనియన్ పని చేస్తుందని అన్నారు. నిబంధనలు పెట్టి తమకు అన్యాయం చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



యూనియన్ నాయకురాలు, కామేపల్లి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram